ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
శనివారం 25 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 293 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### ఎస్పీ ఎక్కడ.. కలెక్టర్, పోలీసులపై
## పొంగులేటి ఫైర్



# 20 లక్షల ఇళ్లు ఇవ్వండి

- -పీఎంఏవై కింద తెలంగాణకు మంజూరు చేయండి
- -మూసీకి 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీకి 55 వేల కోట్లివ్వండి
- -మెట్రో రైల్ ఫేజ్-1ను జాయింట్ వెంచర్‌గా చేపట్టండి
- -విద్యుత్తు సంస్థల రుణాలకు వడ్డీ రేట్లను తగ్గించండి
- -పట్టణ ప్రగతికి తోడ్పడండి.. ఖట్టర్‌కు సీఎం రేవంత్‌వినతి
- -పట్టణాభివృద్ధి, విద్యుత్తు శాఖలపై కేంద్ర మంత్రి సమీక్ష
- -దావోస్ ఒప్పందాలపై సీఎంను అభినందించిన ఖట్టర్




**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):**
ప్రధానమంత్రి ఆవాస యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు పలు ప్రాజెక్టుల నిర్మాణాల కోసం నిధులు కేటాయించి, మంజూరు చేయాలని కోరారు. శుక్రవారం రాష్ట్రానికి వచ్చిన కేంద్రమంత్రి శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో పీఎంఏవై-అర్బన్ పథకంతోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్తు శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు హాజరైన సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దేశ పట్టణ జనాభాలో 8 శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని తెలిపారు. పీఎంఏవై 2.0లో చేరిన



### అక్రమ నిర్మాణాలపై హైడ్రా మరో
# కీలక నిర్ణయం

- -అమీన్‌పూర్ మున్సిపాలిటీలో సమగ్ర సర్వేకు హైడ్రా సిద్ధమైంది.
- -రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు
- -అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఆక్రమణలపై నిగ్గు తేల్చే పనిలో హైడ్రా అధికారులు




### రైతు భరోసా నిధుల విడుదలకు
## ముహూర్తం ఖరారు



**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):**
రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. గతంలో ఈ పథకం అమలులో జరిగిన లోటు పాట్లను ప్రస్తుతం ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఈ పథకం పక్కా పకడ్బందీగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులోభాగంగా.. జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు ముహూర్తం ఖారారు చేసింది.
వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి రూ. 6000 చొప్పున పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది.


# 'డంప్ యార్డ్' సమస్యకు తెర

- -ఫలించిన బండి సంజయ్ క్రుషి
- -తెలంగాణకు దక్కాల్సిన వాటాకంటే అధిక ఇండ్లు
- -మంజూరుకు కేంద్రం హామీ
- -కరీంనగర్ పర్యటన ఏర్పాట్లపట్ల కేంద్ర మంత్రి ఫిదా
- -మనోహర్ లాల్ కట్టర్ పర్యటన దిగ్విజయవంతం
- రాజకీయాలకు అతీతంగా అందరినీ
- -ఒకే వేదికపై తీసుకొచ్చిన బండి
- -రాజకీయాలకంటే తమకు కరీంనగర్ అభివృద్దే లక్ష్యమని ప్రకటించిన ముగ్గురు నేతలు
- -కరీంనగర్ రాజకీయాలు రాష్ట్రానికి ఆదర్శం కావాలని కోరుతున్న నేతలు

**కరీంనగర్, జనవరి 24 (అక్షరం న్యూస్)**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ క్రుషి ఫలించింది. కరీంనగర్ ప్రజలను ఏళ్ల తరబడి వేధిస్తున్న 'డంపింగ్ యార్డ్ ' సమస్యకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్యటనతో ఎట్టకేలకు పరిష్కారం లభించేలా చేయడంలో సంజయ్ విజయ వంతమయ్యారు. డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తానని, అందుకు ఎంత ఖర్చయినా కేంద్రమే భరిస్తుందని బహిరంగ సభ వేదికగా కేంద్ర మంత్రి హామీ ఇవ్వడంతో కరీంనగర్ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బండి సంజయ్ చేసిన క్రుషి వల్లే ఇది సాధ్యమైందని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల



### సంచలన విషయాలు బయటపెట్టిన
# ఎల్ అండ్ టీ..



**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలపై కమిషన్ శుక్రవారం చేపట్టిన విచారణ ముగిసింది. విచారణకు హాజరైన ఎల్ అండ్ టీ ప్రతినిధులు కీలక విషయాలను వెల్లడించారు. ఎల్ అండ్ టీ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ రాజు, వైస్ చైర్మన్ సురేష్, రజినీష్.. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ప్రాజెక్టు నిర్మాణం, నాణ్యత, బ్లాక్ సెవెన్ కుంగుబాటుపై కమిషన్ వరుస ప్రశ్నలు సంధించగా.. ఎల్ అండ్ టీ ప్రతినిధులు కీలక విషయాలను బహిర్గతం చేశారు. నిర్మాణంలో నాణ్యత పాటించారా అని కమిషన్ ప్రశ్నించగా.. వంద శాతం క్వాలిటీ నిర్మాణం చేశామని ఎల్ అండ్ టి ప్రతినిధులు సమాధానమిచ్చారు. నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్స్, డ్రాయింగ్స్ ప్రకారమే మేడిగడ్డ ఆనకట్ట నిర్మించామన్నారు. డిజైన్‌లో అంచనా వేసిన ప్రవాహ వేగం కంటే ఎక్కువగా ఉన్నందునే ఆనకట్ట దిగువన అప్రాన్, సీసీ బ్లాకులు దెబ్బతిన్నాయని ప్రతినిధులు తెలిపారు. ఈ కారణంగానే

### ఆ నివేదిక తర్వాతే
## మహిపాల్‌పై నిర్ణయం



- కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుంది
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్

### మీర్‌పేట్ హత్య కేసులో
## సంచలనం



### దిల్‌రాజు ఇంట్లో ముగిసిన
## సోదాలు.
### కీలక అంశాలు వెలుగులోకి



**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):**
: టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. నాలుగు రోజుల పాటు దిల్ రాజు నివాసంలో సుదీర్ఘంగా తనిఖీలు చేసిన ఐటీ అధికారులు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ సోదాలు ముగిసిన తర్వాత దిల్‌రాజును శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కార్యాలయానికి తరలించారు.

# 20 లక్షల ఇళ్లు ఇవ్వండి

తొలి రాష్ట్రమైన తెలంగాణ.. ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన వివరాలు, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉందని చెప్పారు. దేశంలోని మహానగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోలిస్తే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టివిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-1 కింద ఆరు కారిడార్లను గుర్తించామని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో మొదటి ఐదు కారిడార్లకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్ల వ్యయం అవుతుందని, ఈ డీపీఆర్‌లను ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యం (జాయింట్ వెంచర్) కింద వీటిని చేపట్టి నిధులు కేటాయించాలని సీఎం కోరారు.
గ్రేటర్ హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పురపాలిక ల అభివృద్ధికి కేంద్రం సహకారం అందించాలని కేంద్రమంత్రి ఖట్టర్‌ను సీఎం

రేవంత్ కోరారు. హైదరాబాద్‌లో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు రూ.55,652 కోట్ల ఆర్థికసాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 65% భూభాగం పట్టణ పరిధిలోనే ఉందని తెలిపారు. రాష్ట్రాన్ని రూ.లక్ష కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టి న ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రికి వివరించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవల్‌పమెంట్‌కు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. మూసీలోకి మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కిలోమీటర్ల (మొత్తం గా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణం చేపడుతున్నామని, వీటికి రూ.10 వేల కోట్ల నిధులు ఇవ్వాలన్నారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పురపాలక సంస్థల పరిధి లో మురుగునీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం తెలిపారు. అమృ త్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గు ర్తించి నిధులు సమకూర్చాలన్నారు. వరంగల్ నగరంలో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు నిధులివ్వాలని కోరారు.

లక్ష సౌర పంపులు కేటాయించండి..

తెలంగాణలోని గిరిజన రైతులకు నిరంతరం సాగునీరు అందించేందుకు వీలుగా పీఎం కుసుమ్ పథకం కింద లక్ష సౌరపంపులను కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క.. కేంద్రమంత్రి ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు. రా ష్ట్రానికి కుసుమ్-సీ ఎఫ్ఎల్ఎస్ కాంపోనెంట్ కింద 2,500 మెగావాట్లను కేటాయించాలన్నారు. విద్యుత్తు సరఫరా, నెట్‌వర్క్ బలోపేతానికి రూ.488 కోట్ల అం చనా వ్యయంతో 9 ప్రాజెక్టుల నివేదికలను కేంద్రాని కి సమర్పించామని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం(ఆర్డీఎసఎస)లో తెలంగాణ డిస్కమ్‌లను చేర్చాలన్నారు. రాష్ట్ర విద్యుత్తు సంస్థలకు.. విద్యుత్తు ఫైనా న్స్ కార్పొరేషన్ (పీఎఫసీ), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఈసీ)లు ఇచ్చిన రుణాలకు సంబంధించిన వడ్డీ రేట్లను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. కొత్త పునరుత్పత్తి విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి రెం డేళ్లకు పైగా సమయం పడుతుందని, అందువల్ల ఆర్‌పీపీవో లక్ష్యాలను చేరుకోలేకపోయినందుకు వి ధించే జరిమానాలను మాఫీ చేయాలన్నారు. కాగా, స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించినందుకు సీఎం రేవంత్‌రెడ్డిని.. కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అభినందించారు. కాగా, సమీక్ష సందర్భంగా తెలంగాణలో పురపాలక శాఖ, హైదరాబాద్ అభివృద్ధిపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌ను ఖట్టర్ తిలకించారు.

మంత్రులతో సీఎం భేటీ నేడు

సీఎం రేవంత్ రెడ్డి శనివారం అందుబాటులో ఉండే మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న పథకాలపై సమీక్ష చేయనున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ నేస్తం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంపై చర్చించే అవకాశం ఉంది. అదేవిధంగా గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తుల మీదా చర్చించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణకు మరో విడత గ్రామ సభలను నిర్వహించే అంశంపైనా సీఎం సమీక్షించే అవకాశం ఉంది.

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా మరో కీలక నిర్ణయం

హైదరాబాద్: అమీన్‌పూర్ మున్సిపాలిటీలో సమగ్ర సర్వేకు హైడ్రా సిద్ధమైంది. రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఆక్రమణలపై నిగ్గు తేల్చే పనిలో హైడ్రా అధికారులు ఉన్నారు. తమ కాలనీలోని పార్కులు, రహదారులతో పాటు కొన్ని ప్లాట్లను పక్కనే ఉన్న గోల్డెన్ కీ వెంచర్స్ వారు ఆక్రమించారంటూ హైడ్రాకు వెంకటరమణ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 152, 153లో ఉన్న వెంకటరమణ కాలనీలో హైడ్రా అధికారులు సర్వే చేశారు. పార్కులు, రహదారులు కబ్జాకు గురైనట్లుగా నిర్ధారణకు హైడ్రా అధికారులు వచ్చారు.
వెంకటరమణ కాలనీలోకి చొరబడి గోల్డెన్ కీ వెంచర్స్ ఆక్రమణలకు పాల్పడినట్లు ప్రాథమిక నిర్ధారణ చేశారు. ఈ విషయంలో మరింత లోతైన సర్వే చేయించేందుకు హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సర్వే ఆఫ్ ఇండియా , ఏడీ సర్వే సంయుక్త ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేసేందుకు హైడ్రా అధికారులు ప్రయత్నం చేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని వెంకటరమణ కాలనీకి ఆనుకుని పలు కాలనీల నుంచి కూడా హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇలా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సమగ్ర సర్వే చేసేందుకు హైడ్రా అధికారులు సిద్ధమయ్యారు.

అందరి సమక్షంలో పారదర్శకంగా జరిగే ఈ సర్వేలో భాగస్వామ్యం కావాలని హైడ్రా అధికారులు కోరారు. హైడ్రా సర్వే అంటూ చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులను గోల్డెన్ కీ వెంచర్స్ నిర్వాహకులతో పాటు.. పలువురు ఆక్రమణదారులు తప్పుదోవ పట్టిస్తున్నారు.

వారి ఆక్రమణలు కప్పి పుచ్చుకోడానికి చేస్తున్న ప్రయత్నాలకు ఎవరూ బలి కావద్దని హైడ్రా అధికారులు సూచించారు. ఇప్పటికే పలు ఆరోపణల నేపథ్యంలో గోల్డెన్ కీ వెంచర్స్ ఆస్తులను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్(ఈడీ) అటాచ్ చేసిన విషయం విధితమే. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని ఆర్టీసీ కాలనీ, రంగారావు వెంచర్, చక్రపురి కాలనీ వాసులు కూడా ఏమైనా కబ్జాలుంటే ఫిర్యాదు చేయాలని.. ఈ సమగ్ర సర్వేలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తామని హైడ్రా అధికారులు చెప్పారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని కాలనీ వాసులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఏమైనా ఫిర్యాదులుంటే హైడ్రా కార్యాలయానికి వచ్చి నేరుగా ఫిర్యాదు చేయాలని హైడ్రా అధికారులు సూచించారు.

# 'డంప్ యార్డ్' సమస్యకు తెర

కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కరీంనగర్ తీసుకురావడంలో, హామీలు ఇప్పించడంలో స్థానిక ఎంపీ, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కరీంనగర్ లో ఏళ్ల తరబడి వేధిస్తున్న" డంపింగ్ యార్డ్" సమస్యకు ఎట్లాగైనా పరిష్కరించాలని కంకణం కట్టుకున్న బండి సంజయ్ కుమార్ కొద్దిరోజుల క్రితమే ఈ విషయాన్ని మనోహర్ లాల్ కట్టర్ ద్రుష్టికి తీసుకెళ్లారు. కరీంనగర్ డంపింగ్ యార్డ్ ద్వారా దాదాపు 10 డివిజన్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, అనేక రోగాలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా కరీంనగర్ ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. బండి వినతిపట్ల ఆనాడే మనోహర్ లాల్ కట్టర్ సానుకూలంగా స్పందించారు. తాజాగా నేడు కరీంనగర్ బహిరంగ సభా వేదికగా 'డంప్ యార్డ్' సమస్యను పరిష్కరిస్తామని, అందుకు ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధమని హామీ ఇవ్వడంతో బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ఇంకోవైపు కరీంనగర్ అభివృద్ధి విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా సంజయ్ తో కలిసిరావడం కరీంనగర్ ప్రజలతోపాటు రాష్ట్ర రాజకీయాల్లోనే చర్చనీయాంశమైంది. జెండా, ఎజెండాలు వేరైనా కరీంనగర్ అభివృద్ధి విషయంలో తమది ఒకే మాట అని, కరీంనగర్ అభివృద్ధే తమకు ప్రధాన ఎజెండా అని ఈ సభా వేదికంగా ముగ్గురు నేతలు చెప్పడం విశేషం. రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై కలిసి రావడం శుభ పరిణామమని, ఈ విషయంలో బండి సంజయ్ తీసుకున్న చొరవ అభినందనీయమని కరీంనగర్ లోని మేధావులు, విద్యావేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఒక పార్టీపై ఇంకో పార్టీ నేతలు చిర్రుబుర్రులాడుతూ, కొట్లాడుకుంటున్న ఈ తరుణంలో కరీంనగర్ రాజకీయాలు ఆదర్శంగా నిలుస్తాయనడంలో సందేహం లేదని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

నాయకులు, ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

మరోవైపు కేంద్ర హౌజింగ్ మంత్రిగా ఉన్న కట్టర్ కరీంనగర్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి అధిక సంఖ్యలో ఇండ్లు కేటాయిస్తామని ప్రకటించడం మరో సానుకూల పరిణామం. "ఈ ఏడాది కోటి ఇండ్లను దేశవ్యాప్తంగా నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. అందులో తెలంగాణకు రావాల్సిన వాటా కంటే అధికంగా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాం"అని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి చేసిన తాజా ప్రకటన రాష్ట్రంలో ఇండ్లులేని పేదల పాలిట వరంగా మారనుంది. కట్టర్ హామీపట్ల రాష్ట్ర రెవిన్యూ, గ్రుహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మరో మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం సంతోషం వ్యక్తం చేశారు. "గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లను నిర్మించకుండా పేదల పొట్టకొట్టింది. నిలువ నీడ లేకుండా చేసింది. ఫలితంగా రాష్ట్రంలో 65 లక్షల కుటుంబాలకు పైగా ఇండ్లు కావాలని ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్నారు. కేంద్రం అధికంగా ఇండ్లను మంజూరు చేస్తే పేదలకు గూడు లభిస్తుంది"అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి కరీంనగర్ బహిరంగ సభా వేదికగా పేర్కొన్నారు.

## దిల్‌రాజు ఇంట్లో ముగిసిన

# సోదాలు.

దిల్ రాజు ప్రొడక్షన్స్ కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. రెండేళ్లుగా నిర్మించిన చిత్రాల వ్యయం, ఆదాయాలపై ఆరా తీస్తున్నారు.
నాలుగు రోజుల పాటు జరిగిన ఐటీ సోదాల్లో కీలక అంశాలను గుర్తించారు. వచ్చిన లాభాలకు కట్టిన ట్యాక్స్‌కు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. అలాగే సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపై ఐటీ అధికారులు ఫోకస్ పెట్టారు. దిల్‌రాజు ఇంట్లో కీలక పత్రాలను ఐటీ అధికారులు సీజ్ చేశారు. దిల్‌రాజు కార్యాలయంలో కూడా ముఖ్యమైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం లీగల్ ఫార్మలిటీస్‌ను ఐటీ పూర్తి చేస్తోంది. దిల్ రాజ్ ఇళ్లు, కార్యాలయంతో పాటు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో సీజ్ అయిన పత్రాలను అధికారులు వెరిఫై చేస్తున్నారు.
అలాగే టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లో వరుసగా నాలుగు రోజుల పాటు ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. సోదాల్లో భాగంగా కీలక అంశాలను గుర్తించింది ఐటీ. భారీగా నిధులు తరలించినట్లు అధికారులు ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.

కీలక డాక్యుమెంట్లను సీజ్ చేసింది. గత రెండేళ్లుగా దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన ఆదాయానికి భారీ వ్యత్యాసాలు ఉండటం.. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు కూడా పెద్ద మొత్తంలో వ్యత్యాసాన్ని గుర్తించింది ఐటీ. ఈ క్రమంలో టాలీవుడ్ ఇండస్ట్రీపై ఐటీ శాఖ విరుచుకుపడినట్లు తెలుస్తోంది. పుష్ప 2 సినిమాకు సంబంధించిన నిర్మాతల ఇళ్లలో కూడా దాదాపు మూడు రోజుల పాటు సోదాలు నిర్వహించారు.

రూ.1800 కోట్ల ఆదాయం వచ్చినప్పటికీ పన్నుల చెల్లింపులు తక్కువగా ఉన్నట్లు ఐటీ నిర్ధారించింది. నాలుగు రోజులుగా 18 ప్రదేశాల్లో 55 మంది బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు. టాలీవుడ్‌లో ఎప్పుడూ లేని విధంగా టాలీవుడ్ ఇండస్ట్రీపై ఐటీ దాడులు చేసింది. గతంలో భారీ బడ్జెట్ సినిమాలు చేసిన ఆదాయం ఎక్కువగా వచ్చిందని ప్రకటించిన నిర్మాతల ఇళ్లలోనే ఐటీ అధికారులు దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఏకకాలంలో పెద్ద బ్యానర్స్ ఉన్న నిర్మాతలపై ఐటీ శాఖ దాడులు చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈరోజు మధ్యాహ్నం తరువాత ఐటీ శాఖ అధికారులు దాడులకు సంబంధించి స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. అలాగే ఐటీ సోదాలపై నిర్మాత దిల్ రాజు కూడా మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఆ నివేదిక తర్వాతే

# మహిపాల్‌పై నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):**
"కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా " అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

కేటీఆర్‌కు సవాల్..

పెట్టుబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు.



## మీర్‌పేట్ హత్య కేసులో

# సంచలనం

**హైదరాబాద్, జనవరి 24 (అక్షరం న్యూస్):**
మీర్‌పేట్ హత్య కేసు లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులకు పలు కీలక ఆధారాలు లభ్యమయ్యాయి శరీర అవయవాలు కాల్చిన ఆనవాళ్ళను పోలీసులు సేకరించారు. హత్యకు ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాల్చిన ఆనవాళ్ళలో డిఎన్ఏ సేకరించారు, దొరికిన డీఎన్ఏతో పాటు పిల్లల డీఎన్ఏతో పోలీసులు టెస్ట్ చేయనున్నారు. శుక్రవారం మరోసారి గురుమూర్తిని పోలీసులు ప్రశ్నించనున్నారు. కాగా నిందితుడు గురుమూర్తి పిల్లల స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు. పండుగ తర్వాత ఇంట్లోకి రాగానే వాసన వచ్చిందని అమ్మ ఎక్కడా అని అడిగితే నాన్న మౌనం గా ఉన్నాడని గురుమూర్తికి సంబంధించిన విషయాలను పోలీసులకు చెప్పారు. కాగా మాధవిని హత్య చేసినట్లు గురుమూర్తి ఒప్పుకున్నాడు. అయితే విచారణలో పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పోలీసులు నిందితుడిని పోలీసులు మరోసారి చెరువు వద్దకు తీసుకువెళ్లారు. ముఖ్యమంగా గురుమూర్తికి మరో మహిళతో అక్రమ సంబంధం ఉన్న నేపథ్యంలో భార్యను వదిలించుకోవాలనే ప్రయత్నంలో భాగంగానే గురుమూర్తి ఈ హత్య చేశాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఈరోజు సాయంత్రం వరకు పోలీసులు మరికొన్ని కీలక ఆధారాలు సేకరించనున్నారు.
గురుమూర్తి ఉంటున్న ఇంటి నుంచి అవశేషాలను పడేసినట్లుగా చెబుతున్న జిల్లెలగూడ చెరువు వరకు ఉన్న అన్ని సీసీ కెమెరాల డీవీఆర్‌లనూ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జనవరి 16 నుంచి మాధవి కదలికలు ఎక్కడా కనిపించకపోవడంతో ఇంట్లోనే ఆమె హత్య జరిగి ఉంటుందని నిర్ధారణకు వచ్చారు. శరీర భాగాలను డ్రైనేజీలో వేశాడేమో అనే అనుమానంతో పోలీసులు పరిసర ప్రాంతాల్లోని అన్ని డ్రైనేజీ మ్యాన్ హెూళ్లను తెరిపించి పరిశీలించారు. అయినా ఎలాంటి ఆధారాలు లభించలేదు. గురుమూర్తిని మీర్‌పేటలోనే పోలీసులు విచారించారు. విషయం బయటకు పొక్కడంతో అతడిని ఓ రహస్య ప్రదేశానికి తీసుకెళ్లి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.. గురువారం రాత్రి వరకు కూడా పోలీసులు ఈ కేసుకు సంబంధించి పెదవి విప్పకపోడం గమనార్హం..

## ఎస్పీ ఎక్కడ.. కలెక్టర్, పోలీసులపై

# పొంగులేటి ఫైర్

కరీంనగర్, జనవరి 24: కరీంనగర్ పర్యటనలో పోలీసులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ( ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే తోసివేయడంపై అధికారుల తీరుపై మండిపడ్డారు. కలెక్టర్‌పైన పొంగులేటి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వాట్ ఆర్ యూ డూయింగ్.. వాట్ ఈజ్ దిస్ నాన్ సెన్స్ అంటూ తీవ్రంగా ఆగ్రహించారు. ఎస్పీ ఎక్కడ అంటూ సీరియస్ అయ్యారు. కరీంనగర్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్యటన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

కాగా.. కరీంనగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ జిల్లాకు చేరుకున్నారు. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోరన్టుకు చేరుకున్న కేంద్రమంత్రికి రాష్ట్ర మంత్రులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. కరీంనగర్‌లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు ప్రారంభించారు. అనంతరం బైపాస్ రోడ్‌లో డంప్ యార్డ్‌ను సందర్శించనున్న కేంద్రమంత్రి కట్టర్.. అక్కడి నుంచి హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు.

## సంచలన విషయాలు బయటపెట్టిన

# ఎల్ అండ్ టీ..

ప్రాజెక్టు బ్లాకులు కుంగినట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు.

నీరు నిల్వ చేసిన మొదటి సీజన్ తరువాతే మేడిగడ్డ ఆనకట్టలో సమస్యలు తలెత్తాయని ఎల్ అండ్ టీ ప్రతినిధులు.. కమిషన్‌కు తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు తగిన డిజైన్స్ ఇవ్వాలని నీటిపారుదల శాఖను కోరామన్నారు. నాలుగేళ్లు అయినా నీటిపారుదల శాఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. 2019 లోనే లోపాలను పరిష్కరించి ఉంటే మేడిగడ్డ ఆనకట్టకు ఇంత ప్రమాదం వాటిల్లేది కాదని ఎల్ అండ్ ప్రతినిధులు చెప్పారు. ప్రారంభం నుంచి కుంగే వరకు ఆనకట్ట ఎప్పుడూ ఖాళీగా లేదని పేర్కొన్నారు. సమస్యలు కొనసాగుతూనే వచ్చి ఆ ప్రభావం ఏడో బ్లాక్‌పై పడి ఉండవచ్చన్న ఎల్ అండ్ టి ప్రతినిధులు చెప్పారు.ఇక మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో ఎలాంటి సబ్ కాంట్రాక్టులు ఇవ్వలేదని ఎల్ అండ్ టీ ప్రతినిధులు.. కాళేశ్వరం కమిషన్‌కు తెలిపారు. కాఫర్ డ్యామ్‌కి సంబంధించి ఎలాంటి అనదపు డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఆనకట్ట పూర్తి అయినట్లు ధృవీకరణ పత్రం కూడా ఇచ్చారని.. డిఫెక్ట్ లయబిలిటీ గడువు కూడా పూర్తి అయ్యిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు తెలిపారు. అయితే, కుంగిన బ్లాక్‌ను రిపేర్ చేయొచ్చా అని కమిషన్ ప్రశ్నించగా.. విభిన్న సమాధానాలు చెప్పారు ఎల్ అండ్ టి ప్రతినిధులు

## రైతు భరోసా నిధుల విడుదలకు

# ముహూర్తం ఖరారు

వ్యవసాయ శాఖ అందించిన తాజా గణాంకాల ప్రకారం.. వర్షాకాలంలో 1.49 కోట్ల ఎకరాలల్లో పంట సాగు అయినట్లు ప్రభుత్వానికి నివేదిక అందింది. ఇక దాదాపు 3 లక్షల ఎకరాలకుపైగా భూములు సాగు యోగ్యం కాదని తేల్చి.. వాటి సర్వే నెంబర్లను సైతం ప్రభుత్వం బ్లాక్ చేసింది. ఇక రైతు భరోసా అమలుకు రూ.8900 కోట్లు నిధులు అవసరమవుతాయని ఇప్పటికే ప్రభుత్వానికి ఆర్థిక శాఖ నివేదిక అందించింది.ఈ రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన రైతులకు వ్యవసాయ శాఖ సూచించింది. అందుకోసం అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలంది. 2025, జనవరి 01వ తేదీ తర్వాత కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొంది. దరఖాస్తుదారుడి పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం చేసిన జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ ఖాతా జిరాక్స్, పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారాన్ని క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాల్సి సూచించింది.
అయితే గతంలో పెట్టుబడి సహాయం వచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్ నెంబర్ ఏమైనా మార్పులుంటే.. కొత్త బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఖాతాకు సంబంధించిన జిరాక్స్ కాఫీని.. దరఖాస్తు ఫారమ్‌కు జత చేసి సమర్పించాల్సి ఉంటుంది.2025, జనవరి 01 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్‌లో ఉన్న పట్టాదారుల డేటా.. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూమి పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నుంచి పొందబడినదని.. డిజిటల్ సంతకం అయిన రైతులు ఈ పథకానికి అర్హులని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. అయితే గతంలో రైతు బంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని వివరించింది.



# ధాన్యం బోనస్ రైతుల బ్యాంకు ఖాతాలకు వెంటనే జమ చేయాలి..

**రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి ..**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా -వినతి**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 24 (అక్షరంన్యూస్)**

వైరా:– రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల ధాన్యం క్వింటాళ్ల కు ఇచ్చే రూ 500 బోనస్ రైతులు బ్యాంకు ఎకౌంటు కు వెంటనే జమ చేయాలని, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు, తహశీల్దార్ కెవి శ్రీనివాసరావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం బోనస్ వైరా మండలం లో గత 45 రోజులు నుంచి రైతులు ఎకౌంటు లకు జమచేయడం లేదని అన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో ఖరీఫ్ సీజన్లో వరి అలస్యం కావడం వల్ల వరి కోతలు డిసెంబర్ రెండవ వారం నుంచి ప్రారంభం అయి ఇప్పటి కి కొనసాగుతున్నాయి అని మొదటి రెండు, మూడు రోజులు ధాన్యం విక్రయం చేసిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రైతుల ఎకౌంటు లో జమ చేసింది అన్నారు. తర్వాత నుంచి బోనస్ డబ్బులు జమ చేయడం లేదన్నారు, పెండింగ్ లో ఉన్న బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కోసం వందలాది మంది రైతులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉండి అట్టి డబ్బు బ్యాంకు లకు చెల్లించిన రైతులు రుణమాఫీ కాక, ప్రైవేట్ అప్పులు భారం పెరిగిపోతోంది అన్నారు. బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు ఎలాంటి మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, సంక్రాంతి పురుషోత్తం, హరి వెంకటేశ్వరరావు, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, తోట నాగేశ్వరరావు, కామినేని రవి, నల్లమల కోటేశ్వరరావు, చింత నిప్పు చంద్రరావు, గాలి శివ, అమరనేని వెంకటేశ్వరరావు, మచ్చా కృష్ణ మూర్తి, గొల్లపూడి ప్రకాశరావు, రుద్రాక్షల నరసింహాచారి, మాడపాటి, వెంకట్, మాడపాటి రాజేష్, వెల్పుల రాములు, గుమ్మా నరిసింహరావు, పాసంగులపాటి చలపతిరావు, గట్టమ్మ, సోసైటి డైరెక్టర్లు, సంక్రాంతి నర్సయ్య, బాణాల కృష్ణమాచారి, బెజవాడ వీరభద్రం, ఏలూరి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న ఇల్లందులో జరిగే రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయండి.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ రాష్ట్ర రెండవ మహాసభ ప్రచారాన్ని గోదావరిఖని పట్టణంలో శుక్రవారం వివిధ కాంట్రాక్టు సెక్షన్లలో నిర్వహించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ హాజరై మాట్లాడుతూలి

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం గత 25 సంవత్సరాలుగా మన సంఘం అనేక పోరాటాలు అనేక సమ్మెలు అనేక ఆందోళనలు నిర్వహించింది తుమ్మితే ఊడిపోయే ముక్కు అని మాట్లాడిన స్థాయి నుంచి కాంట్రాక్ట్ కార్మికులు కూడా సింగరేణిలో భాగమే అనే స్థాయికి చేరుకున్నాం అయినప్పటికిని ఇంకా కాంట్రాక్టు కార్మికుల జీవితాల్లో వెలుగులు రాలేదు. చాలీచాలని వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు లేక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికుల బతుకులు కొట్టుమిట్టాడుతూనే ఉన్న పరిస్థితి ఉన్నది. ఈ క్రమంలోనే మన సంఘం దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఐక్యం చేసే క్రమంలో దేశవ్యాప్త కార్మిక సంఘ నిర్మాణంలో భాగంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా గా ఆవిర్భావం చెంది ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకత్వంలో సింగరేణిలో మరొక్కసారి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.

గత ప్రభుత్వ కాలంలో ఒక్క పైసా వేతనం కాంట్రాక్ట్ కార్మికులకు పెంచలేదు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చి నెల రోజుల్లో అమలు చేస్తామని హామీ కూడా ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటికీని వేతనాలు పెంచలేదు. లాభాల్లో మాత్రం 5,000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చి అల్ప సంతోషాన్ని మాత్రమే ఇచ్చింది. సోలార్ తదితర డిపార్ట్మెంట్లలో ఈ ఐదువేల రూపాయలు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఇవ్వలేదు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. సింగరేణి ప్రతిష్టాత్మకంగా సోలార్ పవర్ ప్లాంట్ ని ఏర్పాటు చేసింది. కానీ అందులో పని చేస్తున్నటువంటి కార్మికులకి, కాంట్రాక్ట్ కార్మికులకు ఇస్తున్న జీవో అమలు చేయడం లేదు, సింగరేణి మాత్రం నాకు సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నది. సింగరేణిలో 30 సంవత్సరాలకు పైగా సింగరేణి వేబ్రిడ్జిల వద్ద పనిచేస్తున్న బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్,

కోల్ ట్రాన్స్పోర్ట్, నర్సరీ, సులబ్, లాంటి ఎన్నో విభాగాల కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తించడంలేదు. వారిని కాంట్రాక్ట్ కార్మికులుగా యాజమాన్యం గుర్తించడంలేదు, వారికి కనీస వేతనాలు సీఎం పిఎఫ్ బోనస్ లాంటి కనీస హక్కులను సైతం అమలు చేయలని ముఖ్యమంత్రిని కోరుతున్నాం. కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకసార్లు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (%ఖజ×%) ప్రతినిధి బృందంతో పాటు గౌరవ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గుమ్మడి నరసయ్య నేతృత్వంలో ప్రభుత్వానికి, గౌరవ మంత్రులకు ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చాం. వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశాం. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు పెంచుతామని అంటున్నాదే తప్ప ఇంతవరకు వేతనాలు పెంచే చర్యలు మాత్రం చేపట్టడంలేదు. గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో ఖాళీగాఉన్న క్వాటర్సులను కూలగొట్టి ప్రభుత్వ సంస్థలకు అప్పజెప్పింది. ఇంకా మిగిలి ఉన్న క్వాటర్సులను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. క్వాటర్సులను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని కోరుతున్నాం.

ఈ క్రమంలోనే గతాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించుకునే లక్ష్యంతో 31 జనవరి 2025 నాడు శుక్రవారం రోజున పోరాటాలకు పురిటిగడ్డగా ఉన్న ఇల్లందు పట్టణ కేంద్రంలో జరుపుకోబోతున్నది. భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించుకునే లక్ష్యంతో జరుపుకుంటున్న ఈ మహాసభకు సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఇంకా లిఈ కార్యక్రమంలో ఆర్ జీ వన్ అధ్యక్షులు కొయ్యడ శంకర్ రామగుండం రీజియన్ నాయకులు మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, ఎర్రల సారయ్య, కలువల రాయమల్లు, ఎం వాసుదేవ రెడ్డి, ఆర్ శ్రీనివాస్, పి దీక్షకుమారి, డి రాంబాబు, మమత, లక్ష్మి, సాయి, హరి తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే యుజిసి ముసాయిదా నిబంధనలు తక్షణమే రద్దు చేయాలి..

**ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం..**

**వైస్ చాన్సర్ల నియామకం గవర్నర్లకు అప్పచెప్పే ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి..**

**ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : ఫెడరల్ హక్కులను కాలరాసే, ప్రభుత్వ యూనివర్శిటీలను మూసివేసే కుట్రలకు యుజిసి తెరలేపిందని, వైస్ ఛాన్సలర్ లను గవర్నర్లకు కట్టబెట్టే నిర్ణయాని వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం యూనివర్సిటీ పీజీ కళాశాల ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్నం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు భారత దేశ ఉన్నత విద్యారంగంలో ప్రమాదకరమైనదిగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. విద్యను మరింత కేంద్రీకరణ కార్పొరేట్ కరుణ, కాషాయకరణ చేసే దిశగా బీజేపీ పునుకుంటుందని అన్నారు. నూతన విద్య విధానం 2020 లో భాగంగా తీసుకొని వస్తున్నా

ఈ ప్రతిపాదనలను ఫెదరిజం ప్రాథమీక సూత్రాలను ఉల్లంఘిస్తూ రాజ్యంగం మూల సూత్రాలను బలహీనం పరిచే విధంగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయి అన్నారు. అదే కాకుండా విద్యలో రాష్ట్రల హక్కులను దెబ్బతీసి వారి స్వయంప్రతిపత్తిని అణిచివేస్తున్నాయన్నారు విద్యను బలవంతంగా కేంద్రికరించి భారత రాజ్యాంగలో ఉమ్మడి జాబితాల్లో ఉన్న విద్య యుజిసి నిబంధనల ద్వారా కేంద్రం రాష్ట్రాల హక్కులను లాక్కుంటుందన్నారు. ఇ విద్య విధానాలను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర లలో ఇది బలవంతంగా అమలు చేసే కుట్రకు బిజెపి తెరలేపింది అన్నారు. బిజెపి ప్రభుత్వం నిబంధనలతో ఇండియన్ నాలెడ్జి సిస్టమ్స్( ఐకేఎస్ ) ప్రమోట్ చేయలని పేరుతో రాష్ట్రల జాబితా లో విద్య ఉండడం అవసరం అనే దానికి ఉందాహరణ తమిళనాడు కేరళ రాష్ట్ర ల విద్య పై చేస్తున్న కృషి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ల పై గవర్నర్తో విద్య వ్యవస్థ పై ఎంత దాడి జరుగుతుందో చూస్తున్నాం రాష్ట్రలు తమ ప్రత్యేక సామజిక రాజకీయ సాంస్కృతిక ఆర్థిక అంశాలను అనుగుణంగా విద్య విధానాలను రూపొందిచుకోవడం ప్రాముఖ్యతను రాష్ట్రలను నొక్కి చెప్తున్నాయని, యూజీసీ ముసాయిదా పేరుతో తీసుకుంటున్న చర్యలు, పరిపాలన పరమైన సమస్య కాదని ఇది భారత రాజ్యాంగ నిర్మాణం పై దాడి అని రామకృష్ణ వ్యాఖ్యానించారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైదాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదయాక సాధనగా హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఉన్నత విద్యను పడుకునేందుకు విద్య వేతలు విద్యార్థులుయూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్. నాగుల మేర, వంశి జిల్లా నాయకులు రాకేష్ ప్రతాప్ రాజు రమ్య శ్రావణి సుజాత దీప్తి తదితరులు పాల్గొన్నారు...

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 24 (అక్షరంన్యూస్)**

వైరాలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం సమీపంలో ఉన్న శ్రీ సత్య సాయి వేద పాఠశాల నందు శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవం మూడు రోజులు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

శ్రీ సత్య సాయి బాబా వారి సృష్టించిన దివ్య మంగళసూత్రం చేత కళ్యాణని కూర్చున్న దంపతులచే కళ్యాణం వైభోగం నిర్వహించారు.

ఈ కళ్యాణ మహోత్సవానికి 400 మంది జంటలు ఈ సీతారామ కళ్యాణం లో పాల్గొని పూజలు నిర్వహించారు ఉదయం 9 గంటల నుండి విఘ్నేశ్వర పూజ పుణ్యవచనం రుద్రాభిషేకం గో పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి శ్రీ సత్యసాయి సేవా సంస్థల భక్తులు జిల్లా సేవాదళ్ సమన్వయకర్తలు సమితి కన్వీనర్లు

విచ్చేసి భక్తులకు సేవలందించారు శ్రీ సీతారాముల కళ్యాణం తిలగించేందుకు వివిధ మండలాల నుండి సత్యసాయిబాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు విచ్చేసి కళ్యాణ వైభవాన్ని తిలకించారు. శ్రీ సీతారాముల కళ్యాణం ను వేద ఘనపాటులైనా ఇరవై నాలుగు మంది చే కల్యాణ నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్య సాయి సేవ సంస్థల రాష్ట్ర అధ్యక్షులు పి వెంకట్రావు జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర రావు సమితి కన్వీనర్ సిహెచ్ శేష సత్య కుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ జంధ్యాల గౌరీనాథ శాస్త్రి శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ పుట్టపర్తి ఉపాధ్యక్షులు ఆర్ జె రత్నాకర్ కార్యదర్శి బ్రహ్మశ్రీ కరెడ్ల సూర్యనారాయణ సహాయ కార్యదర్శి బ్రహ్మశ్రీ శ్రీ ష్ణ చంద్రశేఖర్ సత్య సాయి సేవా సంస్థల భక్తులు డాక్టర్ కాపా మురళీకృష్ణ చింతోజు నాగేశ్వరరావు కన్యదారి హనుమాయమ్మ వేద పాఠశాల అధ్యాపకులు దుబ్బాక కుమార్ శర్మ చింతలపూడి వెంకటేశ్వరరావు శ్రీరామన అచ్యుత్ జిల్లా మహిళా కోఆర్డినేటర్లు జిల్లా మహిళా కార్యవర్గం తదితరులు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి హై స్కూల్లో విద్యార్థినులకు షీ టీం పై అవగాహన సదస్సు



**జ్యోతి నగర్ ఎన్ టి పి స జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ లోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ .మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు స్నేహలత, హెడ్ మాస్టర్ మంజూష మరియు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించిన..అడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్రీజ




**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 24 (అక్షరంన్యూస్)**

జడ్.పి.హెచ్.ఎస్ ఏనుకూరులో చిన్నారి ప్రోగ్రాం శుక్రవారం జడ్పిహెచ్ఎస్ ఏనుకూరు లో చిన్నారి ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎడిషనల్ జాయింట్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకొని రానున్న ఎస్ఎస్సి ఎగ్జామ్ లో అత్యధిక జీపీని జిపిఏ ని సాధించాలని కోరారు..ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, మంచి స్పర్శ ,చెడు స్పర్శ, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. అనంతరం మధ్యాహ్న భోజనం వారితో మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, డాక్టర్ లాస్య, గురు ప్రసాద్, అరుణ, పుష్పరాణి, లీగల్ సెల్ అంజలి, సఖి సరిత, పాఠశాల ఉపాధ్యాయులు కస్తూరి విజయలక్ష్మి, పుల్లయ్య, శంకర్రావు ,చంద్ర ప్రకాష్, వర్జినియా, రాంబాబు, నరసింహారావు, సులోచన, భీమ్ సింగ్ ,హత్తి రామ్, వీరయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆశీస్సులు అందరికీ ఉండాలి

**సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్ట్ కల సహకారమైంది..**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**






**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 24 (అక్షరంన్యూస్)**

వైరా నియోజకవర్గ కేంద్రంలోని శాస్త్రి నగర్ శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సత్య సాయి సేవ సమితి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్య సాయి బాబా ఆశీస్సులు తో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని వ్యవసాయ రంగం పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరారు . సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్ట్ కల సహకారమైందని అన్నారు ఆ సత్య సాయి బాబా ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్త వెంకటేశ్వరరావు సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు సత్యసాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ శ్రీరామన అచ్యుత్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ నూకల శ్రీనివాసరావు ఏపూరి రాజారావు నూకల అన్నపూర్ణ రాయల అన్నపూర్ణ రంగా వాసవి వజ్జినేపల్లి సునీత సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజా నాయకుడికి ఘన నివాళులు

## బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతి. కాంస్య విగ్రహ స్థాపన, బి.అర్. సర్కిల్‌గా నామకరణం

## ఘన నివాళులర్పించిన ప్రముఖులు

**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి జనవరి 24, (మహమ్మద్ యూసుఫ్ అలి)**

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు రాజకీయ జీవితం నేటి యువత కు ఆదర్శంగా నిలిచింది. మధ్య తరగతి రైతు కుటుంభానికి చెందిన బిరుదు రాజమల్లు రాజకీయ జీవితం ఎన్నో ఒడి దుడుకులను ఎదుర్కొంది. రెడ్డి సామాజిక వర్గానికి ఎక్కువ పట్టున్న నీయోజక వర్గం లో బి.సి. అభ్యర్ధి గా బిరుదు రాజమల్లు రాణించడం మామూలు విషయం కాదు. అందుకు ఎంతో శ్రమ, ప్రత్యర్తుల్ని ఎదుర్కొనే ధైర్యం, తో పాటు ప్రజాదారణ అవసరం. ఇవన్నీ కూడ కట్టుకోవడంలో రాజమల్లు సఫలమయ్యారు. విద్యాభ్యాసనంతరం సుల్తానాబాద్ గ్రామపంచాయతీలో కరోబార్ గా జీవితాన్ని మొదలుపెట్టారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ గా రాజకీయ ప్రయాణం మొదలుపెట్టి ఎమ్మెల్యే వరకు ఎదిగారు. కొన్ని కారణాల వల్ల అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బిరుదు రాజమల్లు కు టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే కు దీటుగా గట్టి పోటీ నిచ్చి కేవలం దాదాపు 2000 ఓట్ల తేడాతో ఓడిపోవడంతో అందరి దృష్టి రాజమల్లు పై బడింది జనాకర్షణ గల వ్యక్తి గా రాజకియ పార్టీలు గుర్తించాయి. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా మంచి మెజారిటీ తో గెలిచారు.



సుల్తానాబాద్ పట్టణంలో నీటి కొరత విపరీతంగా ఉండేది. జనాలు తాగే నీటి కోసం ఎన్నో అవస్థలు పడుతుండేవారు. మంచినీటి సమస్య తీర్చడం లో బిరుదు రాజమల్లు చాలా కృషి చేశారు. ఎమ్మెల్యే గా సేవలందిస్తూనే ఏంతో మంది యువత కు రాజకియ జీవితం ప్రసాదించారు.యువత రాజకీయాల్లోకి రావాలని యువత ను ప్రోత్సహించే వారు. మొన్న జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గెలుపు కోసం ఎంతో కృషి చేశారు.

గతేడాది ఇదే రోజున స్వర్గస్తులైన బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహాన్ని పట్టణం నడిబొడ్డున స్థాపించడం తో పాటు బి. అర్ సర్కిల్ గా నామకరణం చేయడం బిరుదు అభిమానులకు ఎంతో సంతోషాన్నిచ్చింది. బలమైన ప్రజా నాయకుడికి ఘనమైన నివాళి అంటూ ప్రజలు కొనియాడుతున్నారు.పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, ప్రముఖులు, నివాళులర్పించారు.

# అర్హులైన ప్రతి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ఇండ్లు ఇవ్వాలి

## పూర్తి రుణమాఫీ చేయాలి రైతు బోనస్ కూడా ప్రతి రైతుకు అందేలా చూడాలి

## ఆత్మీయ భరోసా కూడా ప్రతి పేద కూలికి ఇవ్వాలి



**పెద్దపల్లి టౌన్ జనవరి 24 అక్షరం న్యూస్**

రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష దోరినితో సంక్షేమ పథకాలు మరియు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇచ్చేలా వ్యవహరిస్తున్నారని అలా కాకుండా అర్హులైన పేద ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందేలా చేయాలని అన్నారు బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ అధ్వర్యంలో పెద్దపల్లి ఆర్డీవో కి మెమోరండం ఇవ్వడం జరిగింది అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని ప్రతి ఒక్క పేద కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని అలాగే బ్యాంకులకు అప్పు ఉన్న ప్రతి ఒక్క రైతుకు 100% రుణమాఫీ చేస్తామని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందని అధికారంలోకి వచ్చిన తర్వాత తూతూ మంత్రంగా మాత్రమే రుణ మాఫీ కావచ్చు ఇతర పథకాలను కావచ్చు నామా మంత్రంగా మాత్రమే అమలు చేయడం జరిగినది భారతీయ జనతా పార్టీ పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే తమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే కాకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వాలి అలాగే ప్రతి పేద కూలికి 12,000 రూపాయలు ఇవ్వాలని మేము కోరడం జరుగుతున్నది.

అలాగే 100% రుణమాఫీ చేయాలి అలాగే పెద్దపల్లిలో జరిగినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పబ్లిక్ మీటింగ్ కు ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ఉండడానికి మాత్రమే రైతులకు బోనస్ ఇచ్చి తదనంతరం బోనస్ ఇవ్వకుండా మోసం చేయడం జరుగుతుంది కావున బోనస్ కూడా ప్రతి ఒక్క రైతులకు ఇవ్వాలని మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతుల పక్షాన కోరుతున్నాము అని లేని యెడల భారతీయ జనతా పార్టీ పక్షాన అందోళత్మక కార్యక్రమాలు చేపడతామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు జిల్లా కౌన్సిల్ మెంబర్ కావటీ రాజగోపాల్ తంగడ రాజేశ్వరరావు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ఉప్పు కిరణ్ ఎర్రోళ్ళ శ్రీకాంత్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శీను ఓల్లె తిరుపతి ముంజ రాజేంద్ర ప్రసాద్ గుడ్ల సతీష్ కుక్క వంశీ పిట్ట వినయ్ గాధాసి సతీష్ వేణు సోడా బాబు హర్షదీప్ నోముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గోన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి -24 అక్షరం న్యూస్**

బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలికలను సం రక్షించాలని, వారిని చదివించాలని బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.




నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు . అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బేటి బచావో బేటి పడావో కు మద్దతుగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బొర్డు పై కలెక్టర్ సంతకం చేశారు. ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు, కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాలిందిని, జిసిడిఓ జి. కవిత, పెద్దపల్లి సీడీపీవో కె. కవిత, సంపద కుమారి ,అంగన్వాడీ సూపర్వైసర్లు ప్రేమలత, పుష్పాలత, %ణజూా% పి. కమలాకర్, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్, సఖి కోఆర్డినేటర్ డి. స్వప్న, చైల్డెన్ కోఆర్డినేటర్ బి. ఉమాదేవి, మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య, అకౌంటెంట్ సమత,ఐసిపిఎస్, సఖి బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల బేసిక్ ఫౌండేషన్ కోర్స్ దరఖాస్తు గడువు ఫిబ్రవరి 15 వరకు పొడగింపు

## ... జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగా రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి-24 అక్షరం న్యూస్**

పోటీ పరీక్షల బేసిక్ ఫౌండేషన్ కోర్స్ దరఖాస్తు గడువు ఫిబ్రవరి 15 వరకు పొడగింపుజరిగిందని , ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జె.రంగా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మన జిల్లాలో అర్హులైన మైనార్టీలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు బౌద్దులు ,జైనులు పార్సికులు) నుండి (గ్రూప్స్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిటీ, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి 4 నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.అర్హత గల మైనారిటీ అభ్యర్థులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ పెద్దపల్లి కార్యాలయంలో ఫిబ్రవరి 15,2025 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు జత పరచాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ సలహాదారున్ని కలిసిన ధూపదీప నైవేద్య జిల్లా అధ్యక్షులు చక్రవర్తి ఆచార్యులు



**గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి24/అక్షరం న్యూస్:-**

రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారుడు హరా?రా వేణుగోపాలరావున మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో ధూప దీప నైవేద్యంలో భాగంగా అర్చకులకు ప్రభుత్వము నుండి రావలసిన నెలసరి వేతనం గత మూడు నెలలుగా పెండింగ్ ఉన్నందున తక్షణమే విడుదల చెయ్యాలనీ వివిధ జిల్లాల అధ్యక్షులతో పాటు జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు చక్రవర్తి ఆచార్యులు తక్షణమే మూడు నెలల జీతాలు ఇప్పించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలోనే మీకు కలిపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ జోగులమ్మ గద్వాల జిల్లా అధ్యక్షులు చక్రవర్తి ఆచార్యులు ఉమ్మడి మహబూబ్నగర్ అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షులు బావ మహేష్ వనపర్తి జిల్లా అధ్యక్షులు లక్ష్మీకాంత శర్మ వివిధ జిల్లాల బాధ్యులు కార్యదర్శులు అధ్యక్షులు పాల్గొన్నారు

# ఘనంగా శౌర్య దివాస్ దినోత్సవ వేడుకలు

- శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్ లో నేతాజీకి స్కాట్స్ విద్యార్థుల గౌరవ సెల్యూట్ ....

- ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వాహణ...



**జ్యోతి నగర్ ఎన్ టి పి స జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శౌర్య దివస్ దినోత్సవ వేడుకలు ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సోసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు అడ్డుకుంటపల్లి లోని శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణములో ఘనంగా జరిగాయి. ముందుగా నేతాజీ చిత్రపటానికి స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థిని విద్యార్థులు మహనీయులు నేతాజీకి గౌరవ సెల్యూట్ చేశారు. తరువాత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ పాఠశాల యాజమాన్యం సూర్యదేవర వెంకటేశ్వరరావు -జ్యోతి లు, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ ముఖ్య లు యాదవ రాజు మాట్లాడినారు. నేతాజీ దేశానికి చేసిన నిస్వార్థ సేవలను వారు కొనియాడారు. ప్రతి విద్యార్థి నేతాజీని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ప్రాంతానికి,దేశానికి సేవలను అందించాలని వారు కోరారు. అనంతరం పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను వివరించారు. దాసరి స్వప్న మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సూర్యదేవర వెంకటేశ్వరరావు జ్యోతి, ట్రస్ట్ నిర్వాహకులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోపా ఆధ్వర్యంలో పది విద్యార్థుల కు స్టడీ మెటీరియల్ అందచేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -24(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం జడ్పీ హెచ్ ఎస్ బంధన్కల్ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు గోపా( గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ )రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ విద్యార్థుల కు పంపిణి చేశారు ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు మెటీరియల్ వినియోగించుకొని పదవ తరగతి లో ఎక్కువ మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏళ్ళమ్మల లక్ష్మణ్ గౌడ్, మండల అధ్యక్షులు పరశురామ్ గౌడ్, గోప సభ్యులు శారద దేవి,బండి పరశురాములు, వెంకట గోపాల చారి సత్యనారాయణ రావు రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గరిబోళ్ళ ఆర్.ఎం.పి డాక్టర్ విజయ సారధి ఆఖరి మజిలీ యాత్రకు

## చేయూత నిచ్చిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఎలకలపల్లి గేటుకు చెందిన విజయ పార్థసారథి 70 శుక్రవారం మధ్యాహ్నం గోదావరిఖని ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ లో మరణించినట్లు తెలిసింది,మృతుడు విజయ సారథి గత 40 సంవత్సరాల క్రితం ఆంధ్ర నుండి వలస వచ్చి14 వ డివిజన్ ఎలుకల పల్లి గేట్ లో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని భార్య తో నివాసం ఉండే వారని వృత్తి రీత్యా ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేసే వాడని ఎంతో మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేవారని స్థానికులు గుర్తు చేశారు కనీసం సొంత ఇల్లు కూడా సంపాదించుకోలేదని ,చేతిలో చిల్లి గవ్వ లేక మృతుని భార్య రోదన చూసిన స్థానికులు,సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే హాస్పిటల్ వద్దకు పాడే సామానులు పంపినట్లు స్థానికులు తెలిపారు పార్టీలకు అతీతంగా నాయకులు తలా కొన్ని డబ్బులు చందాలు వేసుకొని మిగతా దహన సంస్కరణ కార్యక్రమం చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు మరియు ఫౌండేషన్ సభ్యులం దరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే స్తున్నా మని స్థానికులు తెలిపారు ఈ కార్యక్ర మంలో ఎలకలపల్లి గేట్ కు సంబంధించిన స్థానికులతో పాటు పార్టీలకతీతంగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

### అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంతమైన వాతావరణంలో

# ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి

### ఎన్టీపీసీలో కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం భద్రత ఏర్పాట్లపై సమీక్ష







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 24**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అధ్యక్షతన ఈ నెల 28 వ తేదీన జిల్లా పరిషత్ పాఠశాల, జ్యోతి నగర్ ఏన్టీపీసీ లో జరిగే ఎన్టీపీసీలో 2400 మెగా వాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కు సంబందించి పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు , పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., గారు, ఏన్టీపీసీ, రెవిన్యూ అధికారులు, ఇతర శాఖ ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పటిష్టమైన భద్రత బందోబస్త్ ఏర్పాట్లు, కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలు, ఎన్ని గ్రామాలు, ఎంతమంది ప్రజలు హాజరు అవుతారు, సమావేశం లో పాల్గొనే ముఖ్యమైన వారి లిస్ట్ గురించి, పాస్ ల ఇష్యూ, బారికేటింగ్ ఏర్పాటు, మీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురించి, ఆఫిషల్స్ వచ్చే దారిలో బందోబస్త్ మరియు పబ్లిక్ వచ్చే దారిలోల ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్ పబ్లిక్ గ్యాలరీ లో పోలీస్ సిబ్బంది ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, పార్కింగ్ స్థలాలు గురించి, పబ్లిక్ భోజనాలకి సంబందించిన ఏర్పాటు స్థలం, ఎప్పటి నుండి ఇప్పటివరకు మీటింగ్ కార్యక్రమం, సమావేశం లో ఏర్పడే ప్రధాన సమస్యలు, వాటిపై ముందస్తు చర్యల పై చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వేణు గారు, పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, చందన్ కుమార్ సమంత, ఏన్టీపీసీ, సిజీఎమ్, బి. కె. శికధర్ హెచ్ ఓ హెచ్ ఆర్, బినోయ్ జోషి ఏటఎం, ప్రవీణ్, డీజీఎం, కె. వి. రావు, డీజీఎం, బి గంగయ్య ఆర్డీవో పెద్దపల్లి, ది. వి. కె శాస్త్రి సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఎం. వాసంతి తహసిల్దార్ కమాన్పూర్, జ్యోతి తహిసిల్దార్ పాలకుర్తి, తూము రవీందర్, తాసిల్దార్, అంతర్గం, టి రాజలింగు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, కుమారస్వామి తహసిల్దార్ రామగుండం, బిక్షపతి, ఈ ఈ, టీజీపీసీబీ ఆర్వో రామగుండం, వీరేష్, ఏ ఈ ఈ,టీజీపీసీబీ, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఏన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కుమార్, అంతర్గం ఎస్ఐ వెంకట్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి,ఏన్టీపీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల జాబితాలో అనర్హుల పేర్లు

### బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు గంప



**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 24/ అక్షరం న్యూస్:-**

ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో గందరగోళం చెలరేగింది.రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అర్హుల జాబితాలో అనర్హుల పేర్లు ఎలా వచ్చాయని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు అధికారులను నిల దీశారు.పథకాలకు అర్హులను వదిలి అనర్హు లను ఎలా ఎంపిక చేశారని అధికారులపై ఆగ్ర హం వ్యక్తం చేశారు.భూములు,పక్కాభవనాలు ఆర్థిక బలవంతులు ఎలా అర్హులవుతారని అధికారులను ప్రశ్నించారు.క్షేత్ర స్థాయిలో పరి శీలన చేయకుండానే అర్హుల జాబితా తయారు చేయడం సరికాదని మండిపడ్డారు.అర్హులను కాదని అనర్హులను సంక్షేమ పథకాలకు కేటా యిస్తే చూస్తూ ఊరుకోమన్నారు.అర్హుల జాబి తాలో పేర్లు లేని వారందరూ మరోసారి దరఖాస్తు చేసుకుంటే స్వీకరిస్తామని అధికారులు చెప్పడం తో ఎన్నిసార్లు ఇలా దరఖాస్తులు స్వీకరిస్తారని అసహనం వ్యక్తం చేశారు.అర్హత కలిగిన వారం దరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాల న్నారు.లేనిచో ప్రజలను సమీకరించి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు.

# ఇసుక లారీలను నిలుపుదల చేయాలి

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో.**
**ములుగు/నూగూరు వెంకటాపురం**
**/జనవరి 24/అక్షరం న్యూస్:-**

రహదారి మరమ్మత్తు పనులు పూర్తి అయ్యే వరకు ఇసుక లారీలను నిలుపుదల చేయాలని శుక్రవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సూరవీడు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ..గత మూడు సంవత్సరాల క్రితం 11 కోట్ల వ్యయంతో ప్రారం భమైన రాష్ట్రీయ రహదారి పనులు 47 కోట్ల రూపాయలకు చేరుకున్నప్పటికీ నేటికీ పూర్తి కాలేదని విమర్శించారు.అక్కడక్కడ మరమ్మ తులు చేపట్టి నప్పటికీ ఫలితం లేదన్నారు. అధిక లోడుతో తిరుగుతున్న ఇసుక లారీల వల్ల మండల వ్యాప్తంగా 35 కిలోమీటర్ల మేర రహదా రిపై అతి పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు.రహ దారి నాసిరకం నిర్మాణం ఒకవైపు మరోవైపు అధిక లోడుతో వెళుతున్న లారీల వల్ల ప్రయాణి కులకు గంటల సమయం పడుతుందని తెలి పారు.భద్రాచలం నుంచి రావలసిన ఆర్టీసీ బస్సు లు పూర్తిస్థాయిలో నిలుపుదల చేయడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్ర యించి అధిక డబ్బులు చెల్లించి ప్రయా ణిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు సంక్రవి ంచే పరిస్థితి ఉందన్నారు. రహదారిపై లేచిన దుమ్ముతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు గగ్గోలు పెడుతు న్నారని ఆరోపించారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్ అండ్ బి ఏఈ అవినాష్ చరవాణిలో ఉన్నతాధి కారులు, టి.ఎస్.ఎం. డి.సి.పిఓ తో సంభాషించి ఇసుక లారీలను నిలుపు దల చేసి వారం రోజు లలో రహదారి పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను,పిఎసిఎస్ మండల ఉపాధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ, మండల కమిటీ సభ్యు లు పర్శిక రాంబాబు,కాపుల వెంకటేశ్వర్లు, పండా శీను, కారం వెంకట నరసయ్య,బొగ్గుల వెంకట నారాయణ,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# కడియం ను విమర్శించే నైతిక హక్కు రాజయ్యకు లేదు

### రాజయ్య చిల్లర రాజకీయాలు మానుకో
### దేశంలోనే' బర్తరఫ్' తొలి ఉప ముఖ్యమంత్రి రాజయ్య



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 24:**

స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు అవినీతితో పాటు ఆక్రమాలకు పాల్పడిన దౌర్భాగ్యుడు తాటికొండ రాజయ్యకు ఏమాత్రం లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు మండిపడ్డారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ టికెట్ పొందని రాజయ్య, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టగానే కాంగ్రెస్ లో చేరడానికి విశ్వ ప్రయత్నం చేసి కాం గ్రెస్ అధిష్టానం తిరస్కరణకు గురై చివరకు సిగ్గు.. శేరం.. చీము.. నెత్తురు లేని రాజయ్య అఖరికి అక్క మొగుడే దిక్కన్నట్లు బీఆర్ఎస్ లో చేరడాని ఎద్దేవ చేశారు. దేశంలోనే బర్తరఫ్ అయిన తొలి ఉప ముఖ్యమంత్రి రాజయ్యనే అన్న విషయాన్ని ఆయన మర్చిపోయి మతి భ్రమించి మాట్లాడుతున్నారని, దీంతో రాజయ్యకు కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దళితుడైన రాజయ్య దళితుల నుండే దళిత బంధు పథకం కోసం ఒక్కొక్కరి వద్ద రూ.2 లక్షలు తీసుకున్న దుర్మార్గుడని విమర్శించారు. పార్టీ పదవులు, ఎంపీసీ, జడ్పీటీసీ టికెట్లు, పనుల కోసం లక్షల రూపాయల కమీషన్లు తీసుకున్న చిల్లర రాజయ్య, రాజ్యాంగ పరిరక్షణతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో చేరిన కడియం శ్రీహరిని విమర్శించడమంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. కేసీఆర్ వద్ద గుంట నక్కలా వ్యవహరించి వేల కోట్ల రూపాయలు దండుకున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాటికొండ రాజయ్య తమ తాబేదార్లు, చెంచాగాళ్లతో నీతి, నిజాయితికి మారుపేరైన కడియం శ్రీహరిని విమర్శింపజేస్తే ప్రజలు గ్రామాల్లో తిరుగకుండా తరిమికొడుతారని హెచ్చరించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొనాసి క్రాంతికుమార్, లింగాజీ, బాషుమియా, చెంచు రమేష్, కావటి భాస్కర్, గొరిగె రవి. బిర్రు మధు, రంగు రాజు, ఇబ్రహీం పాష, కడారి రవి, మహేందర్, వెంకటేష్ యాదవ్, గడ్డమీది కిరణ్, జోగా రెడ్డి, గుడి రాంరెడ్డి, భరత్, అబ్బు, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# ద్విచక్ర వాహనదారులకు వినూత్న అవగాహన

# రోజాపూలు ఇచ్చి హెల్మెట్ ప్రాధాన్యత వివరించిన ఎస్సై

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/ జనవరి- 24( అక్షరం న్యూస్ )**

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగం గా శుక్రవారం ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు వినూత్నం గా అవ గాహన కల్పించారు. హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు పూలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లరా దని తెలిపారు. ట్రాఫిక్ జంక్షన్ల వద్ద, సిగ్నల్స్ల వద్ద నిబంధనలను అతిక్రమించరాదన్నారు. మితిమీరిన వేగంతో వాహనం నడిపేవారిపై చట్టప రంగా జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు. సీటుబెల్టు ధరించి కారు నడపాలన్నారు.రో జురోజుకూ రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ. ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు.





**ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 24/ అక్షరం న్యూస్:-**

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభు త్వం పనిచేస్తుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొని ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ..గతంలో గ్రామ సభల్లో మీసే కేంద్రాల్లో నూతన రేషన్ కార్డు కొరకు అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమో దు చేయుటకు వచ్చిన దరఖాస్తులను పరిశీలిం చి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింద న్నారు.గతంలో దరఖాస్తు చేయని వారు ప్రస్తుత గ్రామసభలో దరఖాస్తును అందించవచ్చన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఏజెన్సీ ప్రాంతానికి అదనపు కోటాను మంజూరు చేయవలసిందిగా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్లానన్నారు.సానుకూ లంగా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన లబ్ధిదారులం దరికి అందే విధంగా కృషి చేయడమే తనలక్ష్య మన్నారు.అర్హుల జాబితాలో పేరు రానివారు ఆందోళన చెందవద్దన్నారు.సంక్షేమ పథకాల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంద న్నారు.తాజాగా దరఖాస్తు చేసుకుంటే అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని స్పష్టం చేశారు.ప్రజలను అభివృద్ధి చేయడం,ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు.నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు పథకాలకు అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.సమావే శంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,సీఐ బండారి కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు గగ్గూరి ప్రవీణ్,జనా ర్ధన్,మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసరావు,మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, సొసైటీ అధ్య క్షులు చిడెం మోహనరావు,జిల్లా నాయకులు మన్యం సునీల్, చిడెం సాంబశివరావు, శ్రీరా ముల రమేష్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 24:**

మండలంలోని కంచనపల్లి, నిడిగొండ, ఖిలాషాపూర్, వెల్ది, దాసన్నగూడెం,మేకలగట్టు గ్రామాల్లో శుక్రవారంజరిగిన ప్రజా పాలన గ్రామ సభలు రసాభాసగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మెన్ మారజోడు రాంబాబు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి అందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, అర్హులైన వారందరూ మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహిస్సన్ ముస్తబ, ఎంపిడీవో జి. శ్రీనివాసులు, ఎస్ఐ డి.నరేష్, క్లస్టర్ ఆఫీసర్లు కరుణాకర్, కల్పన, శ్రీనివాస్ రెడ్డి, సంపత్, మధు. జ్యోతి, శ్రీధర్, నర్మెట శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కోమాళ్ళలో ఘనంగా బాలిక దినోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 24:**
మండలంలోని కోమల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో బాలికల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ సందర్ రావు మాట్లాడుతూ ఆడ పిల్లలు మగ పిల్లలకు దీటుగా ఉన్నత విద్యనభ్యసించేందుకు తల్లిదండ్రులు పోత్సహిం చాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో బాలికల దినోత్సవం సందర్భంగా తల్లులను సన్మానించారు. అనం తరం ఆడ పిల్లలను పుట్టనిద్దాం.. చదువనిద్దాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, పుష్ప, అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్లు ఫాతిమా భేగం, సుప్రియ, స్వప్న, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి..

**సెల్ ఫోన్ మాట్లాడుతూ.. మద్యం, సేవించి, నిద్ర,మత్తులో వాహనాలు నడపవద్దు...
విలువైన ప్రాణాలను కాపాడుకోవాలి ..
విద్యార్థులకు అవగాహన కనిపిస్తున్న..వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్**





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 24 (అక్షరంన్యూస్)**
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తమ వంతు బాధ్యతగా పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కృషి చేయాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ తెలిపారు. గురువారం మధిర పట్టణంలోని శ్రీనిధి కాన్వెంట్ స్కూల్ నందు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలి అని తెలిపారు. కారు లో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పకుండా వాడాలన్నారు.వాహనాలను అతివేగంగా నడిపి ప్రమాదాలకు గురి కావద్దని ,మద్యం మత్తులో వాహనాలను నడపవద్దని వాహనాలను నడిపేటప్పుడు మీ కుటుంబ సభ్యులు మీకు గుర్తొచ్చే విధంగా ఉండాలని ఆయన అన్నారు .ఎందుకంటే ప్రమాదం జరిగి ఏదైనా జరగదని జరిగితే ఆ కుటుంబం ఏ విధంగా ఇబ్బందులు పడుతుందో గమనించాలన్నారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు వాహన ధృవపత్రాలు కలిగి ఉండి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని అతివేగంగా వాహనాలు నడపద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచందర్, స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు రవాణా శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలకవర్గానికి సన్మానం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి24/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఅయిజ మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియనుండడంతో ఈ రోజు అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో పాలకవర్గానికి నిర్వహించే సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిలపక్ష కమిటీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా అందరిని గౌరవించుకోవడం మన విధి అన్నారు. ప్రజా సమస్యలపై అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**249 కోట్లతో వరద డ్రైయిన్ పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి కావాలి..**
**8 కోట్లతో స్లాటర్ హౌస్ నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక.**
**ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల ద్వారా చెరువులు నింపుతాం..**
**ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి లోని 8వ డివిజన్ లో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, 3 కోట్ల 95 లక్షలతో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని, ఇది వైద్య కళాశాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజులలో అక్కడ కూడా రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో నివాసాలు కోల్పోయే పేదలకు స్థలం, ఇంటి నిర్మాణం చేసి అందించాలని అన్నారు.నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో వచ్చిన వరద పరిస్థితులు పునరావృతం కావద్దని 249 కోట్లతో డ్రైయిన్ పనులు శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని, వేసవికాలం లోపు పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, దీనికి అనువైన స్థలాన్ని వెంటనే ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని మంత్రి కమీషనర్ కు సూచించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ కోసం మౌళిక వసతుల కల్పనకు 8 కోట్ల 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గణతంత్ర దినోత్సవం నాడు శంకుస్థాపన చేయాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఉన్న మున్సిపల్ పార్కులను శుభ్రం చేస్తూ, సాయంత్రం ప్రజలు ఆహ్లాదకరంగా గడిపే విధంగా ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయలను మంజూరు చేస్తున్నామని, ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో 5 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు సంబంధించి రోప్ వే పనులు 30 కోట్లతో చేపట్టామని, వీటికి త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. మనం చేపట్టే పనులు సకాలంలో పూర్తి కావడంతో పాటు నాణ్యతతో ఉండాలని, 10 కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు.రాబోయే 6 నెలల్లో ఖమ్మం పట్టణం రూపు రేఖలు మారిపోయాయనే మంచి పేరు రావాలని, ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు చేసే పనులకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని రైతులకు ఖమ్మం నగరంలో అవసరమైన వసతులు కల్పించాలని, రైతుబజార్ లో సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు తాజా కూరగాయలు, పండించిన రైతులకు లాభం జరిగేలా చూడాలని, రైతులు ఆయిల్ పామ్ వేయాలని, మండలంలోని 30 చెరువులు ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా నింపే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.కార్యక్రమంలో లినగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,లి మంత్రి సూచనల ప్రకారం కార్పోరేషన్ లో విలీన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. నూతన పథకాల అమలుపై ఈ డివిజన్ లో వార్డు సభ ప్రశాంతంగా జరిగిందని, నూతనంగా వచ్చిన 500 దరఖాస్తులను పరిశీలించి అర్హులైన జాబితాను తయారు చేస్తామని అన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలింపు వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశామని, పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ పని తీరును సైతం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. నగర పురపాలక సంస్థ పని తీరు పై సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు నగరంలో ఒక వేయి ప్రదేశాలలో క్యూఆర్ కోడ్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫోన్ నెంబర్ 8333 833 696 ఏర్పాటు చేశామని, వీటికి వచ్చే ఫిర్యాదులను 24 గంటలలో పరిష్కరిస్తామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరం సరిహద్దుల్లో 7 బౌండరీలను గుర్తించి అక్కడ స్వాగత బోర్డులతో పాటు సిసి కెమేరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో జనవరి 25న శనివారం రోజున ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని అవసరమైన వారు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఆధార్ కార్డు సవరణలో అధిక సంఖ్యలో డబ్బులు వసూలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును



**అడవిదేవులపల్లి ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీనివాస్**

**నల్గొండ /అడవిదేవులపల్లి/:జనవరి 24/అక్షరం టౌన్ న్యూస్:**
అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పత్రికా ప్రకటనలో భాగంగా ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, స్థానిక మీసేవ మరియు నెట్ సెంటర్ వాళ్ళు కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాల కోసం అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని, అలాగే ఆధార్ అప్డేట్ పేరుతో గతంలో ఆధార్ కార్డులో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, తెలంగాణ రాష్ట్రంగా మార్చుటకు ప్రజల దగ్గర ఒక్కొక్కరి నుంచి 500 రూపాయలు వసూలు చేస్తున్నారని,మా దృష్టికి వచ్చినది. అలాగే నెట్ సెంటర్ వాళ్ళ మీద ఎవరైనా ఫిర్యాదు చేసినచో చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయి. ఆదాయం, కులం సర్టిఫికెట్ల కోసం మధ్యవర్తులు అవసరం లేదని, నేరుగా స్థానిక తహసిల్దారు ఆఫీస్ కి వచ్చి వారికి కావలసిన పనులు చేయించుకోవచ్చని అన్నారు. కార్యాలయ సిబ్బంది కూడా ఎవరైనా డబ్బులు అడిగినచో నా దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్యామ్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# షాదీ ముబారక్ చెక్కులు లబ్దిదారులకు పంపిణి



**మద్నూర్ / జనవరి 23 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామానికి చెందిన షాదీ ముబారక్ చెక్కులు కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రైస్ ఖాన్ తెలిపారు. శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, మండల యువజన అధ్యక్షుడు హన్మంత్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారేపల్లి గంగారాం, సురేష్ జూబ్రే ఆధ్వర్యంలో లబ్దిదారులకు షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేయడం జరిగింది. చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విధానం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలలో అన్ని వర్గాల వారికి సమూచిత స్థానం కల్పిస్తూ లబ్ధిచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. పేద వారికి అవసరం ఉన్నా సంక్షేమ పథకలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రజా పాలన విధానం కు ఒక వరం లాంటిదని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందటం జరుగుతుందని తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ కు ప్రజల యొక్క మద్దతు ఎల్లప్పుడు ఉంటదని చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు తమ యొక్క అభిప్రాయాలను తెలియజేశారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



**మద్నూర్ / జనవరి 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయ ఆవరణలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు తెలిపారు. శుక్రవారం రోజున మద్నూర్ మండలానికి సంబందించిన ఆయా గ్రామాలకు చెందిన 28 చెక్కులు లబ్దిదారులకు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, యుత్ మండల అధ్యక్షుడు హన్మంత్ యాదవ్ ఆయా గ్రామాల యొక్క కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందించడం జరిగింది. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు ప్రత్యక చొరువతో చెక్కులు మంజూరు చేసి ఇవ్వడం పట్ల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందుకున్న వారు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విధానం ద్వారా రాష్ట్ర అభివృద్ధి కి తొడ్పాటు తో పాటు అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కు తొడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు నైతిక లబ్ది లభించడం జరుగుతుందని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిచేకూర్చడం జరుగుతుంది. రైతన్నలకు 2 లక్షల రూపాయల మాఫీ తో పాటు కౌలు రైతులకు కూడా 12 వేల రూపాయలు అందించి రైతన్నల జీవిత విధానం మెరుగు అయ్యే విధంగా కార్యాచరణ చేపట్టడం జరిగిందని తెలిపారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, ప్రతి నెల కుటుంబానికి 500 వందల రూపాయలకే గ్యాస్ అందించడం, ప్రతి ఇల్లు ప్రకాశవంతంగా వెలుతురు తో ఇల్లు కళ కళాడాలని 200 వందల యూనిట్లు ఉచిత కరెంటు అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు నియోజక వర్గం అభివృద్ధి పై ప్రత్యక దృష్టి పెట్టడం జరిగిందని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గొల్లగూడెం గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 24 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఈజీఎస్ నిధులు ద్వారా అంతర్గత సీసీ రోడ్లు అంచనా విలువ 24.55 లక్షల సీసీ రోడ్లు నిర్మాణం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు ఇంటి నుంచి ప్రాథమిక పాఠశాల వరకు నిర్మాణ కార్యక్రమాన్ని శుక్రవారం భూమి పూజ చేసి సిసి రోడ్లను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.అనంతరం గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గొల్లగూడెం గ్రామంలో సిసి రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని మన సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయికి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి నిధులను మంజూరు చేశారని గొల్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, ముత్తయ్య బొడ్డు, నరసింహా గుండ్ల , సంగెపు వెంకటేశ్వర్లు , గోపయ్య, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల జెండా కార్యక్రమంలో పాల్గొనని విద్యార్థులు

**మద్నూర్ / జనవరి 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే రిపబ్లిక్ డే కార్యక్రమంలో విద్యార్థుల గైర్హాజరు శాతం తగ్గిపోవడం జరుగుతుంది. గత సంవత్సరం కూడా స్వతంత్ర దినోత్సవం (ఆగస్టు -15), రిపబ్లిక్ డే (జనవరి -26) నాడు నిర్వహించే జెండా కార్యక్రమం లో లెక్చరర్ల బృందం యొక్క అడ్మినిస్ట్రేషన్ లేకపోవడం మూలంగా విద్యార్థులు జెండా కార్యక్రమం లో పాల్గొనకపోవడం జరుగుతుంది. విద్యార్థుల ఉజ్వల భవిషత్తుకు పునాది వేసే లెక్చరర్లు విద్యార్థుల యొక్క క్రమ శిక్షణ, జూనియర్ కాలేజీలో నిర్వహించే కార్యక్రమాలకు దూరం కావడం మూలంగా విద్యార్థులకు జెండా యొక్క ప్రాముఖ్యత వాటి యొక్క విశిష్టత కు దూరం కావడం జరుగుతుంది. కాలేజీకు వచ్చే విద్యార్థులు, విద్యార్థినియులు జెండా కార్యక్రమం లో పాల్గొనే విధంగా లెక్చరర్లు విద్యార్థులకు జెండా కార్యక్రమం లో పాల్గొనే విధంగా విద్యార్థులకు అవగాన కల్పించి జనవరి 26 న నిర్వహించే కార్యక్రమం లో పాల్గొనే విధంగా విద్యార్థులకు ఆదేశాలు జారీ చేయాలి. మద్నూర్ గ్రామానికి వచ్చే పోయే వారు జూనియర్ కళాశాలలో విద్యార్థుల యొక్క శాతం తక్కువగా ఉండటం తో మండల వాసులు ఆచార్యం వ్యక్తం చేయడం జరుగుతుంది. కావున ప్రభుత్వ జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు జెండా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా కార్యాచరణ చేపట్టాలని మండల వాసులు కోర్తున్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేత




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 24:**
మండల కేంద్రంలోని హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో అల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను శుక్రవారం అందజేశారు. అలాగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయుడు బాల్నే నాగభూషణం, జోనల్ చైర్మన్ కూరెల్లి పెద్దఉపేందర్. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కందుల అనిల్ కుమార్, కర్మికొండ ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, శంకర్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి24/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఅయిజ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్లలో రేపటి నుంచి వారం రోజులపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ నీలి గోవిందు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. జూరాల వద్ద ఉన్న 220 కెవి సబ్ స్టేషన్లో 100 %వీఎూ% పవర్ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో 160%వీఎూ% పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున ప్రతిరోజు ఉదయం 6:00 నుంచి 10:00, సాయంత్రం 4:00 నుంచి 6:00 మధ్య పవర్ కట్ ఉంటుందని తెలిపారు.

# ఈ ఊరి ఆదాయం ఏడాదికి రూ.50 కోట్లు



కాయకష్టం చేసే రైతులకు పిల్లనివ్వడానికి ఇప్పుడెవరూ అంత తొందరగా ముందుకు రావట్లేదు. మహారాష్ట్రలోని ధుమల్‌వాడీ వాసులకు ఆ సమస్య లేదు. ఊళ్లోనే ఉంటూ వ్యవసాయ పనులు చూసుకునే అక్కడి అబ్బాయిలను అల్లుళ్లుగా చేసుకోవడానికి పోటీ పడుతుంటారు ఆడపిల్లల తల్లిదండ్రులు.ఒకప్పుడు దుర్భిక్షం రాజ్యమేలిన ఆ గ్రామంలో పండ్ల తోటలు కోట్లు కురిపిస్తుండటమే అందుకు కారణం. 'పండ్ల గ్రామం'గా ప్రభుత్వ గుర్తింపు పొందిన ధుమల్‌వాడీని లక్షాధికారుల పల్లె అని కూడా పిలుస్తారు. కూలీనాలీ చేసుకుని బతికే పరిస్థితి నుంచి ఎంతోమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగిన ఆ గ్రామస్థుల కథ- మట్టి మనుషుల పట్టుదలకు ప్రత్యక్ష నిదర్శనం.పచ్చలహారాన్ని మెడకు అలంకరించినంత అందంగా ఉంటుంది మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉన్న ధుమల్‌వాడీ. జాలువారే జలపాతాలూ, పచ్చని కొండకోనలూ చుట్టూ పరచుకుని ఉండటమే అందుకు కారణం. గ్రామంలోని ఇళ్లకీ, కొండ అంచులకీ నడుమన ఉన్న పొలాల్లో సీజన్‌కో రకం పండ్లు సాగవుతూ... ప్రతి రైతు ఇంటిముందరా రాశులు పోసి ఉంటాయి. భౌగోళిక పరిస్థితులూ, పచ్చదనం వల్ల ఆ ప్రాంతమే ఓ పర్యటక ప్రదేశం. దానికితోడు రైతులు తెచ్చిన పండ్ల విప్లవంతో మరికాస్త ప్రత్యేకతను సంతరించుకుంది ధుమల్‌వాడీ. ఒకప్పుడు పంటలు పండక రైతులే కూలీలుగా మారిపోయిన ఆ గ్రామానికి ఇప్పుడు చుట్టుపక్కల ఇరవై గ్రామాల నుంచి కూలీలు పనులు చేయ డానికి వస్తున్నారంటే ఆశ్చర్యమేస్తుంది కదా.సుమారు 250 కుటుంబాలున్న ధుమల్‌వాడీలో కొన్నేళ్ల క్రితం మినుములూ, గోధుమలూ, జొన్నలూ సాగు చేసేవారు. నీటివనరులు పుష్కలంగా ఉన్నా భూసారం లేకపోవడం, చీడపీడల కారణంగా పంటలు సరిగా పండేవికావు. మరోవైపు పంటలకు సరైన ధర లేక రైతులు నష్టపోయేవారు. దాంతో కొంతకాలానికి కొందరు అన్నదాతలు వలసబాట పడితే, మరికొందరు సొంతూళ్లోనే కూలీలుగా మారారు. క్రమంగా ఊరంతా ఖాళీ అవుతుందేమోనని భయపడిన గ్రామపెద్దలు ఆ పరిస్థితుల్లో మార్పు తేవాలని వ్యవసాయ శాస్త్రవేత్తల్ని సంప్రదించారు. భూసారాన్ని పెంచుకునే మార్గాలతోపాటు పండ్లతోటలకి తమ వాతావరణం అనుకూలమైందని తెలుసుకున్నారు. కానీ గ్రామంలోని వారందర్నీ ఒక్కతాటి మీదకు తీసుకురావడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఎందుకంటే పండ్లతోటలు వేస్తే పెట్టుబడి భారీగా పెట్టాల్సి రావడంతోపాటు ఆదాయం అందుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని చాలామంది వెనకడుగు వేశారు. కొందరే పండ్ల తోటలు వేయడానికి ముందుకొచ్చారు. క్రమంగా పండ్ల సాగు చేసే వారు లాభాలు పొందడంతో ఇతర రైతులూ స్పందించారు. ఒక రకం పంట వేస్తే ఒకే సీజన్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. అలా కాకుండా గ్రామస్థులు తమకున్న వెయ్యి ఎకరాల్లో ఇరవై రకాల పండ్ల తోటల్ని సాగు చేస్తున్నారు. మామిడి, దానిమ్మ, సపోటా, సీతాఫలం, అరటి, డ్రాగన్‌ఫ్రూట్, అంజీర, నారింజ, కొబ్బరి, బొప్పాయి, నిమ్మ, జామ, ఉసిరి, ద్రాక్ష, పనస, కొబ్బరి తదితర తోటలను పెంచుకుంటూ ప్రతి సీజన్‌లోనూ ఆదాయం కళ్లజూస్తున్నారు. ఏడాది తిరిగే సరికి దాదాపు నలభై నుంచి యాభై కోట్ల రూపాయల ఆదాయం అందుతోంది ధుమల్‌వాడీ రైతులకు.

# ఏ యాత్రల్ని మెచ్చారంటే...



సెలవులు వస్తే ఎక్కడో అక్కడికి నాలుగైదు రోజులు వెళ్లొచ్చేద్దాం అని కాకుండా... ఈ సంవత్సరం తాము ఎంచుకునే ప్రయాణాలు వీలైనంత వైవిధ్యంగా, కొత్తగా ఉండాలని కోరుకున్నారు ట్రావెల్ లవర్స్.వాటిల్లో ఏమేం ఉన్నాయంటే...ప్రతి యాత్రకీ ఓ అర్థం ఉండాలనుకోవడం, ఓ మంచి జ్ఞాపకంగా మిగలాలనుకోవడం, ఒత్తిడి నుంచి బయటపడాలనుకోవడం... ఇలా రకరకాల అంశాలను పరిగణనలోకి తీసుకుని మరీ ప్రయాణాల్ని ఎంచుకున్నారీ సంవత్సరం. ఆ జాబితాలో మొదట చెప్పుకోవాల్సింది 'ఫ్యామిలీ లేదా గ్రూప్ ట్రిప్స్' గురించి. బంధువులు/స్నేహితులతో కలిసి సరదాగా నాలుగైదు రోజులు గడపడం వల్ల సత్సంబంధాలు పెరగడంతోపాటూ ఓ మంచి జ్ఞాపకం మిగులుతుందనే ఉద్దేశంతోనే చాలామంది ఈ తరహా ట్రిప్స్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. దీని తరువాత రోజువారీ పనుల ఒత్తిడి నుంచి కాస్త విరామం పొందేందుకూ, తమని తాము రీఛార్జి చేసుకునేందుకూ, ఆరోగ్యంగా ఉండేందుకూ 'వెల్‌నెస్ టూరిజం'కి ఓటేశారు. అంటే... ఓ వైపు ప్రయాణాలు చేస్తూనే మరోవైపు శారీరక-మానసిక ఆరోగ్యాన్ని పొందేందుకు రకరకాల ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగా యోగా తరగతులు, సాత్విక ఆహారం, ప్రత్యేక ఆయుర్వేద చికిత్సలు, ధ్యానం, ఫిట్‌నెస్ వర్క్‌షాప్‌లు... వంటి అంశాలపైన దృష్టిపెట్టారు. దీంతోపాటూ 'స్లీప్ టూరిజం', 'వెల్‌నెస్ హాలిడే' పేర్లతో ఒకటిరెండు రోజులు నచ్చిన ప్రాంతానికి వెళ్లి హాయిగా విశ్రాంతి తీసుకున్నవారూ లేకపోలేదు.ప్రకృతితో గడిపారు!బిజీ జీవనవిధానం నుంచి కాస్త విరామం కోరుకున్నవారిలో ఎక్కువమంది ప్రకృతి మధ్య గడిపేందుకే ఇష్టపడ్డారు. అలా వెళ్లిన ట్రిప్పుల్లో 'సన్ టూరిజం' ఒకటి. సూర్యుడి ఎదురుగా వీలైనంత ఎక్కువ సేపు ఉండటం అన్నమాట. అలాంటివాళ్లకోసం రిషికేష్, మనాలీ వంటి ప్రాంతాల్లోని కొన్ని హోటళ్లు తమ రూముల్లో నేరుగా సూర్యరశ్మి పడేలా ప్రత్యేక ఏర్పాటు కూడా చేశాయట. దీంతోపాటు మంచుకొండలమధ్యా, అడవుల్లోనూ విహారయాత్రలు చేసినవారూ ఉన్నారు. ఇక, ఉద్యోగస్తులూ, వ్యాపారరంగాల్లో ఉన్నవారు 'డిజిటల్ నొమాడిజం', 'బ్లీజర్ టూర్స్'పైనా దృష్టిపెట్టారు. ఓ వైపు వృత్తిగత పనుల్ని చూసుకుంటూనే.. ది

మరోవైపు సరదాగా ఆనందించడం అన్నమాట. ఈ టూర్స్‌లో భాగంగా ఇంటర్నెట్ సదుపాయాలున్న ప్రాంతాలూ, వర్క్‌థాన్లపైన ఆసక్తి చూపించారు. అలాగే ఒకేసారి నాలుగైదు ప్రదేశాలు చూడాలనుకోకుండా ఒకసారి ఒకే మజిలీ చేసేవిధంగా 'సింగిల్ డెస్టినేషన్ ట్రిప్స్', ఎక్కడికి వెళ్లినా ఓ ప్రయోజనం ఉండే 'పర్పస్ రిలేటెడ్ ట్రావెలింగ్'... అంటే స్కూబా డైవింగ్, కయాకింగ్, మౌంటెనీరింగ్, గోల్ఫ్... లాంటివీ ఎంచుకున్నారు.గ్లోబల్ ట్రావెల్ ట్రెండ్స్ ప్రకారం... 2022తో పోలిస్తే ఈ సంవత్సరం ఎక్కువమంది భారతీయులు విదేశాలకూ పర్యటించాలనుకున్నారు.

# ఉదయాన్నే అరటిపండు తింటే శరీరానికి ఇన్ని ఉపయోగాలా?

ప్రతి రోజు అరటిపండును తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది విటమిన్ బి6, పొటాషియం, మాంగనీస్ అందిస్తూ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యం, కండరాల పనితీరు, మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం అరటిపండును తినడం వల్ల ఎన్ని లాభాలున్నాయో మీకు తెలుసా ? మనకు అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే పండు ఏదైనా ఉందంటే అది టక్కున అరటిపండు అనే చెబుతాం. ఈ పండ్లు చాలా తక్కువ ధరను కలిగి ఉంటాయి. కనుక పేద వర్గాలకు చెందిన వారు కూడా ఈ పండ్లను సులభంగా కొని తినవచ్చు. అయితే ప్రతి రోజూ ఉదయం అరటిపండును తినడం వల్ల ఎన్ని లాభాలున్నాయో మీకు తెలుసా ? అరటిపండులో విటమిన్ బి6 సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరానికి ఆహారాన్ని శక్తిగా మార్చడంలో, సిరోటోనిన్, డోపమిన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన రక్త హీమోగ్లోబిన్‌ను కూడా నిర్మించడంలో ఈ విటమిన్ బి6 కీలకపాత్ర పోషిస్తుంది.అరటిపండులో సహజ ఫైబర్ ఉండటం వల్ల మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. పెక్టిన్ అనే జీర్ణవ్యవస్థ పనితీరును సరిచేస్తుంది. ఉదయాన్నే అరటిపండు తినడం వల్ల గట్ హెల్త్ మెరుగవుతుంది. అరటిప ండులోని మాంగనీస్ కాలజన్ ఉత్పత్తిని పెంచుతుంది, ఇది చర్మాన్ని కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉదయం అరటిపండు తినడం శక్తిని పెంచడమే కాకుండా చర్మానికి తేజస్సును కూడా ఇస్తుంది.ఫైబర్, సహజ చక్కెరల సమతుల్యత వల్ల అరటిపండు నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తుంది. దీనివల్ల ఆకలి వేయకుండా ఎక్కువసేపు ఉన్నతంగా ఉంటారు. అధిక బరువును నియంత్రించాలనుకునేవారికి ఇది మంచి ప్రారంభ ఆహారం.అరటిపండు సహజంగా కొవ్వులేని ఆహారం. ఇది ఫిల్లింగ్ స్నాక్ గా ఉండటంతో పాటు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కొవ్వుల సమస్యలేని ఆరోగ్యకరమైన అల్పాహారంగా ఇది ఉపయోగపడుతుంది.ఉదయాన్నే వ్యాయామం చేసే వారికీ అరటిపండు మేలు చేస్తుంది.



## ఉద్యోగ, ఉపాధి ఆకాశాల కల్పనపై ప్రేత్యేక ధ్రుష్టి

- నగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణం అభివృద్ధి
- ప్రజాసమస్యలను గుర్తించి పరిస్కారానికి కృషి చేస్తున్నాం
- విమానాశ్రయం నిర్మాణానికి తొలి అడుగుపడింది
- కార్పొరేషన్ ఏర్పాటుతో కొత్తగూడెం దశ మారాబోతోంది ఎమ్మెల్యే : కూనంనేని సాంభశివరావు




మున్సిపాలిటీలో రూ. 6.32కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.23/ అక్షరం న్యూస్: నగరాలు, మహానగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణాన్ని అభివృద్ధి చేసి మెరుగైన సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయి ఆవాస ప్రాంతంగా తీర్చి దిద్దేందుకు కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 11వార్డుల్లో రూ. 6.32కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం, గిరిజన పల్లెలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. విద్య, వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితికి తావివ్వబోమన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, నూతన పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థల ఏర్పాటుకు బాటలుపడతాయన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు తొలి అడుగుపడిందని, అందుకు సంబందించిన పనుల వేగవంతంకోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ, నాణ్యతతో నిర్మాణాలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, డిఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మోరే రూప, నీలావతి, మమతా, ఉమారాణి, శ్రీవల్లి, సత్యభామ, భండారి, వనజ, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పల్లపోతు సాయి, అబిద్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, జె గట్టయ్య, నేరెళ్ల రమేష్, ధనలక్ష్మి, గడ్డం ప్రభాకర్, గుత్తుల శ్రీనివాస్, రాకేష్, ఇర్ఫాన్, కె కిశోరె, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రత, స్థిరత్వం మరియు మన్నికను నిర్ధారించడంలో కాంక్రీట్‌ది కీలక పాత్ర

**"కాంక్రీట్ టాక్ " కార్యక్రమాన్ని నిర్వహించిన అదానీ, అంబుజా, ఏసీసీ సిమెంట్**




హైద్రాబాద్/సిటి /జనవరి.24 /అక్షరం న్యూస్బీ కాంక్రీటు ప్రపంచవ్యాప్తంగా అత్యంత విస్తృతంగా ఉపయోగించే నిర్మాణ సామగ్రిలో ఒకటి అని పి. హెచ్. డి (స్ట్రక్చరల్ ఇంజనీరింగ్) నీట్ ఎంటెక్ డాక్టర్ కే.ఎల్.రాధిక అన్నారు.కాంక్రీటులో మిశ్రమాల పాత్ర అనే అంశంపై అదానీ, అంబుజా, ఏసీసీ సిమెంట్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని ఇంజనిర్లతో "కాంక్రీట్ టాక్" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డాక్టర్ కె.ఎల్. రాధిక పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భగా డా. రాధిక మాట్లాడుతూ కాంక్రీటు, ప్రపంచవ్యాప్తంగా అత్యంత విస్తృతంగా ఉపయోగించే నిర్మాణ సామగ్రిలో ఒకటనీ, నిర్మించిన మౌలిక సదుపాయాల భద్రత, స్థిరత్వం మరియు మన్నికను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తుందను, ఇళ్ళ నుండి ఆకాశహర్మ్యాల వరకు, వంతెనల నుండి ఆనకట్టల వరకు, కాంక్రీటు నాణ్యత నేరుగా నిర్మాణాల పనితీరు మరియు మన్నికను ప్రభావితం చేస్తుందనీ వివరించారు . ప్రాంతీయ సాంకేతిక సేవల మేనేజర్ కృష్ణనున్ని ,హెడ్ కస్టమర్ గజేంద్ర గాడ్లే,

ఎక్సలెన్స్ టెక్నికల్ సర్వీసెస్ చందన్ కపూర్ ,రీజినల్ సేల్స్ మేనేజర్ మరియు అదానీ సిమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానికి రైతులు దరఖాస్తులు చేసుకోవాలి..



వైరా వ్యవసాయ అధికారి మాయన్ మంజుఖాన్

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 24 (అక్షరంన్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన రైతుభరోసా పథకం జనవరి 26ను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఈ పథకం లో భాగంగా జనవరి 1 తేదీ వరకు తహసీల్దార్ కార్యాలయం నందు డిజిటల్ సంతకాలు అయి కొత్తగా పాసుబుక్ వచ్చిన రైతులు అందరూ కూడా రైతు భరోసా పథకానికి అప్లికేషన్లు రైతు వేదిక లో వ్యవసాయ విస్తరణ అధికారి కి అప్లికేషన్ లు రెండు రోజులలోఇవ్వవలనీ వైరా వ్యవసాయ అధికారి మాయన్ మంజుఖాన్ రైతులను కోరారు. 2024-25 సంవత్సరంయా సంగి సీజన్ కి సంబంధించి వైరా మండలంలో 591 మంది రైతులకు కొత్త పాసుబుక్ లు %జజూూ% డేటా నుండి రావడం జరిగింద ని మండల వ్యవసాయ అధికారి అన్నారు. రైతులందరూ కింద తెలిపిన 1.రైతు భరోసా అప్లికేషన్ ఫారం 2.రైతు ఆధార్ కార్డు జీరాక్స్ 3.రైతు పట్టాదార్ పాసుబుక్ జీరాక్స్ 4.బ్యాంకు అకౌంట్ మొదటి పేజీ జీరాక్స్.. పత్రాలను జత చేసి ఏ ఈ ఓ కు అందజేయాలని రైతులకు వివరించారు.

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి..
- జాతీయ బాలికల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24 (అక్షరంన్యూస్)

బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బేటీ పడావో బేటి బచావో పోస్టర్లను ఆవిష్కరించారు. బేటీ బచావో బేటీ పడావో కు మద్దతుగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్ ఫ్లెక్సీపై సంతకం చేశారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొణిజెర్ల మండలం తనికెళ్ళ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ ను కలిసి, ముచ్చటించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ చూడాలని ఆశించిన విద్యార్థినుల కోరిక మేరకు కలెక్టర్ తన చాంబర్ ను చూపించారు. చాంబర్ లో కలెక్టర్లుగా పనిచేసిన వారి జాబితా చూపించి, ఖమ్మం జిల్లాలో అనేక మంది గొప్ప అధికారులు కలెక్టర్లుగా పని చేశారని, ఆర్బీఐ గవర్నర్ గా పని చేసిన సుబ్బారావు సైతం గతంలో జిల్లాలో సేవలు అందించారని తెలిపారు. కలెక్టరేట్ లో సుమారు 62 శాఖలు విధులు నిర్వహిస్తున్నాయని, అధికారులు తమ తమ శాఖల కార్యకలాపాలు చేపట్టడంతో జిల్లాలో అధికార యంత్రాంగం సజావుగా నడుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టరేట్ లో శాఖలు, కార్యకలాపాల గురించి అవగాహన కల్పించారు.

గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి, బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు .

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ. సమ్రిన్, అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- శాఖల సమన్వయంతో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి..
- మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ, నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 24: (అక్షరంన్యూస్)

మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణ, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు.

రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై నెలలోపు ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో ఉపయోగించే సిమెంట్, ఐరన్, కాంక్రీట్, మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన సందర్భంలో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ప్రకియ జరుగుతుందని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టామని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, ఆర్.ఐ. వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలి..

**రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 24 (అక్షరంన్యూస్)

క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

పాత పాల్వంచలోని సాయి యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.

శుక్రవారం పాత పాల్వంచలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో కొత్వాల పాల్గొని, ప్రసంగిస్తూ గెలుపు ఓటములను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయనీ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని కొత్వాల అన్నారు.



**క్రికెట్ పోటీల విజేతలు..**

క్రికెట్ పోటీలో మొదటి బహుమతి ఫరీద్ - 7 జట్టు గెలుచుకోగా, వీరికి యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ రూపాయలు 30,000 /- నగదు, షీల్డు స్పాన్సర్ చేశారు. రెండవ బహుమతి యాసిన్ - 7 జట్టు గెలుచుకోగా, వీరికి పాత పాల్వంచకు చెందిన చిన్న పండు రూపాయలు 15,000 /- నగదు, షీల్డు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి యూత్ సభ్యులు గంగపురి శశి, కంచర్ల ప్రవీణ్, గంగపురి సతీష్, మాజీ జడ్పీటిసి యర్రంశెట్టి ముత్తయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, అజిత్, ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు 90 శాతం కారణం మానవ తప్పిదాలే

**సంగం వెంకట పుల్లయ్య, మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్**

రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఆర్టీఏ కార్యాలయం, భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి/ అక్షరం న్యూస్ :జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయం ఆవరణలో వాహనదారులు, డ్రైవర్లు, లెర్నింగ్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన దరఖాస్తుదారులు, వివిధ వర్గాల ప్రజలకు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రోడ్డు భద్రతా నియమాలను పాటించకపోవడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం మానవ తప్పిదాలే ప్రధాన కారణం. మన మైండ్‌సెట్‌ను మార్చుకుంటే ఈ ప్రమాదాలను తగ్గించొచ్చు, వేలాది ప్రాణాలను కాపాడొచ్చు" అని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు:

రోడ్డు డిజైన్, రోడ్డు పరిస్థితి వాహన నాణ్యత, వాతావరణ ప్రభావం ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి

అయితే, ఈ పరిస్థితులను అధిగమించేందుకు సహనంతో, నైపుణ్యంతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చు అని వివరించారు. "ప్రతి ఒక్కరూ భద్రతపై జాగ్రత్తగా ఉంటే, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణాలను రక్షించడం సాధ్యమవుతుంది" అని సూచించారు.



ప్రధాన సూచనలు వెంకట పుల్లయ్య యమ్ వి ఐ

### యువతకు ప్రత్యేక సందేశం

యువతలో వేగం, నిర్లక్ష్యం, అజాగ్రత్త ఎక్కువగా ఉంటాయి అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి తాము మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల జీవితాలను ప్రమాదంలోకి నెడతాయని హెచ్చరించారు.

"వేగం కంటే ప్రాణం ముఖ్యం" అనే అంశాన్ని గుర్తుంచుకోవాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకండి. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి.

మద్యం సేవించి వాహనం నడపకండి. రోడ్డు గుర్తులను గౌరవించండి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారంతా "భద్రత నా ప్రాధాన్యత" అనే నినాదంతో రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుల్ కె. రవి, ఇతర అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏఎస్పీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 24/ అక్షరం న్యూస్ :నూతన ఏఎస్పీగా విచ్చేసిన విక్రాంత్ కుమార్ సింగ్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన, జీవి రామిరెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజి కలిసి పుష్పగుచ్చం ఇచ్చి, సాలువతో ఘనంగా సత్కరించి ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ద్వారా నిర్వహించినటువంటి కాంపిటీషన్స్ గురించి మాట్లాడుకోవడం జరిగింది, మరియు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ గురించి జామాయిల్ తోటలో నర్సరీలో దినసరి కూలీగా పనిచేస్తూ ఇప్పుడు ఇంటర్నేషనల్ స్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించిన విషయాల గురించి ఏ ఎస్ పి కి తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ అసోసియేషన్ సభ్యులను మరియు జిమ్ కోచ్ జీవి రామిరెడ్డిని అభినందించడంతోపాటు క్రీడా పరమైనటువంటి ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా ఏఎస్పీ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ జిల్లా కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి ( నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్) పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే మదన్మోహన్ ను కలిసిన మునిసి పల్ చైర్మన్ : పద్మ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 24/అక్షరంన్యూస్: విదేశీ పర్యటన ముగించు కుని హైదరాబాద్ కు చేరుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ను మున్సిపల్ చై ర్మన్ పద్మ శ్రీకాంత్ హైదరాబాద్ లోని ఎమ్మె ల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలి శారు ఈ సందర్భంగాపట్టణ కేంద్రంలో అ సంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో తన సొంత ని ధులను కేటాయించి అన్ని హంగులతో పూ ర్తి చేయించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధ న్యవాదాలు తెలిపారు అన్ని రకాల పను లు పూర్తవడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే 26 న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ల బ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మునిసిప ల్ కౌన్సిలర్ నీలకంఠం కాంగ్రెస్ పార్టీ నాయ కులు నునుకొండ శ్రీనివాస్ విద్యాసాగర్ ఉ న్నారు

## దమ్మపేట మజీద్ కు మహర్దశ

**కమిటీ సదర్ దస్తగీరును ప్రశంసిస్తున్న ముస్లిం కమిటీ సభ్యులు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జనవరి 24/ అక్షరం న్యూస్ :-

దమ్మపేట మండల కేంద్రంలోని మజీద్ కమిటీ అధ్యక్షులు ( సదర్) గా ఎన్నికైన షేక్ దస్తగీర్ హయాంలో దమ్మపేట మజీద్ కు మహర్దశ వచ్చిందని స్థానిక ముస్లిం కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాటి టిఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నుండి నేటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వరకు మండల ముస్లిం సోదరులు ఎదుర్కొనే సమస్యల గురించి పోరాడి, ఒప్పించి మజీద్ కమిటీ సభ్యుల సహకారంతో ఇంతటి మసీదు, కబరస్థాన్కు రూపు రేకులు తీసుకువచ్చారని దమ్మపేట మండల ముస్లింలు ఆయనను అభినందిస్తున్నారు. ముఖ్యంగా అనాదిగా ఉన్న కబరస్థాన్ విషయంలో ఆయన చొరవ చూపి ప్రహరీ గోడను నిర్మాణానికి మరియు స్థానిక మజీద్ ఆధునీకరణకు, ప్రవేశద్వారం ఏర్పాటునకు దస్తగీర్ హయాంలోనే జరగటం పట్ల అంతేకాకుండా ఎమ్మెల్యేలు వచ్చి ఇంత ఇంతటి మహత్కార్యం జరగడానికి తమకు అవకాశం ఇచ్చిన మసీద్ కమిటీ చైర్మన్ దస్తగీర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయం గురించి దస్తగీర్ మాట్లాడుతూ దమ్మపేట మజీద్ కమిటీ చైర్మన్గా తనకు అవకాశం ఇచ్చిన ముస్లిం సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ స్థానిక మసీద్ విషయంలో కాకుండా మండలంలో ఉన్నటువంటి ముస్లిం సమస్యలన్నిటికీ సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం చేయిస్తానని ఆయన తెలియజేశారు. తన హయాంలో దమ్మపేట మజీద్ కొంతవరకు అభివృద్ధి చెందిందని, రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఎంతటి మాత్కార్యానికి సహకరించిన దమ్మపేట మండల ముస్లిం సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే నిర్వదిక సమ్మె తప్పదు..

**సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 24/ అక్షరం న్యూస్ : సిఐటియు ఆధ్వర్యంలో ఆర్ ఎం ఓ సంతోష్ కి వినతి పత్రం అందించిన ఏరియా ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది. భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, ఉద్యోగులు కార్మికులకు రావలసిన వేతనాలను ఫిబ్రవరి ఒకటో తారీకు నాటికి విడుదల చేయకపోతే ఫిబ్రవరి 2 నుండి సిఐటియు ఆధ్వర్యంలో నిర్వాధిక సమ్మెకు దిగుతామని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల వేతనాల విడుదల కోసం ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ సంతోస్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ లో వివిధ వి భాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కార్మికులు సుమారు వందమంది ఉన్నారని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కార్మికుల గోడు పట్టించుకునే నాథుడే లేడని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ నుంచి సూపర్నెంట్ దాకా అందరికీ వినతి పత్రాలు ఇచ్చిన స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కి ఎంపీ బలరాం నాయక్ కి వినతిపత్రాలు ఇచ్చినా అదేవిధంగా మంత్రులకు ఇచ్చిన కార్మికుల సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలే కడుపులతో పస్తులు ఉంటూ హాస్పటల్ ఎమర్జెన్సీ అని చెప్పి పని చేస్తున్నా అధికారులకు గాని ప్రజాప్రతినిలో గాని కార్మికులపై దయ కలగడం లేదని ఇటువంటి అనువర్యా పరిస్థితుల్లో ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు వేచి ఉండి ఆలోపు జీతాలు రాకపోతే ఫిబ్రవరి 2వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతారని నర్సారెడ్డి హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతి నిధులు ఈ విషయం లో జోక్యం చేసుకొని వెంటనే కార్మికుల వేతనాల సమస్యను పరిష్కరించాలని వారికి జీతాలు వచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమా, రమణ, కృష్ణ, రమేష్, నాగరాజు, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండ ల విద్యాధికారి: ఏ వెంకటేశం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/జనవరి 24/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండలంలోని సో మిరేగడి తాండ పాఠశాలనుశు క్రవారంమం డల విద్యాధికారి ఎ వెంకటేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఆ యన పరిశీలించారు మూడు నాలుగవ త రగతి విద్యార్థులు ఇంగ్లీష్ పాఠాన్నితప్పు లు లేకుండా చదివినందున విద్యార్థులతో పాటు బోధించిన ఉపాధ్యాయులను అభి నందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్ర ధానోపాధ్యాయులు మల్లీశ్వరరావు హరి నాథ్ రెడ్డి ఉన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి..



వసతి గృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి..

వసతి గృహాల తనిఖీ లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శి, మత్స్యశాఖ డైరెక్టర్ డాక్టర్. ప్రియాంక అల ఐఏఎస్.

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 24/ అక్షరం న్యూస్ –

వసతి గృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల కార్యదర్శి, మత్స్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఐఏఎస్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీనియర్ ఐఏఎస్ అధికారుల సోషల్, మైనారిటీ, బీసీ మరియు గిరిజన సంక్షేమ హాస్టల్లో రాత్రి తనిఖీ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం జిల్లాలో పాల్వంచలో బొల్లోరి గూడెం లో ఉన్నటువంటి టీజీ ఎంఆర్ఎఫ్ వసతి గృహం మరియు తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల కళాశాల ను వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహాల గదులను పరిశీలించారు. అనంతరం స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన బియ్యం ఆహార పరిశీలించారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారిని పరిశీలించి వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థులతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఆమె సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం డాక్టర్ ప్రియాంక అల ఐఏఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం, అల్పాహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భోజనం వండడానికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని ఆదేశించారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 24/అక్షరంన్యూస్: చోరీకి గురైన సెల్ ఫోన్ ను పోలీసులు వెతికి పట్టుకుని శుక్రవారం బా ధితునికి అప్పగించారు ఎల్లారెడ్డి ఎస్సై బొ జ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం పొల్లె పల్లి సుధాకర్ సెల్ ఫోన్ పోయిందని గత సెప్టెంబర్10న ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ను ఉ పయోగించి సెల్ ఫోన్ నుస్వాధీనం చేసుకు న్నారు అట్టి సెల్ ఫోన్ ను శుక్రవారం పోలీ స్ స్టేషన్ లో ఎస్ఐ బొజ్జ మహేష్ బాధితు నికి అందజేశారు ఈ సందర్భంగా సెల్ ఫోన్ అందుకున్న బాధితుడు ఎస్సై కు కృతజ్ఞ తలు తెలిపాడు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా / కొత్తగూడెం /జనవరి 24/ అక్షరం న్యూస్ – భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిల్లో వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. అధిక వేగంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిని కట్టడి చేసేందుకు మరియు మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు ఈ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగానే ఇట్టి తనిఖీలను చేపట్టడం జరిగిందని అన్నారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసినట్లైతే తహశీల్దాం కు సమాచారం అందించాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులు కేటాయించేలా చర్యలు తీసుకుంటారని కలెక్టర్ సూచించారు. విద్యార్థిని, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఉపాధ్యాయులు వంతుల వారీగా ఆహార పదార్థాల నాణ్యతను తప్పనిసరి పరిశీలించాలని ఆదేశించారు. కాగా, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో నీటి వసతి, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు,, పాల్వంచ ఎంఆర్ఓ వివేక్ మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 82 కేజీల గంజాయి పట్టివేత..




కారుతోపాటు ఇద్దరి వ్యక్తుల అరెస్టు.

భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం / జనవరి 24 / అక్షరం న్యూస్ –

ఒరిస్సా నుంచి కేరళకు అక్రమ రవాణ అవుతున్న గంజాయిని ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్, పోలీసులు, ఎస్ఓటీ అనేక రకాల విభాగాలు గంజాయిని అక్రమ రవాణను అడ్డుకుంటున్నారు. ఐనా గంజాయి అక్రమార్కులు శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అన్నట్లుగా గంజాయిని అక్రమ రవాణకు శ్రీకారం చుడుతూ ఎక్సైజ్ పోలీసులకుపట్టుబ డుతున్నారు. శుక్రవారం ఒరిస్సా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలివెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు.

వివరాల్లోకి వెళితే..

ఒరిస్సా మల్కాన్‌గిరి జిల్లా నుంచి కేరళకు అక్రమంగా తరలి వెలుతున్న గంజాయిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ టీం భద్రాచలం కూనవరం రోడ్డు ఆర్టీఓ చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు.

కారులో చూస్తే మాత్రం ఎక్కడ గంజాయి కనిపించదు. కాని కారు బ్యాక్ సీట్ల వెనుక ప్రత్యేకమైన అరను తయారు చేసి అందులో పాస్టిక్ కవర్లో ప్యాక్ చేసిన తీసుక వెలుతున్నారు.

ఈ విషయాన్ని పనిగట్టిన ఎన్ ఫోర్స్ టీమ్ సీఐ సుంకరీ రమేష్ టీం పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గంజాయి ప్యాకెట్లను బ యటకు తీశారు. వాటిని తూకం వేయగా 82 కేజీలుగా ఉంది. కారుతోపాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తీసుక వెలుతున్న కొట్టపంజు బ కోద్దీన్, అబ్ధల్ నిజాద్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కేసును భద్రాచలం ఎక్సైజ్ పోలీస్‌లకు అప్పగించారు.పట్టుకున్న కారు, రెండు సెల్ ఫోన్లు, గంజాయి మార్కెట్ విలువ రూ.కోటీ ఉంటుందని అంచనా వేశారు.గంజాయిని పట్టుకున్న టీంలో హెడ్‌కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్,వెంకట్,హరిష్, విజయ్‌లు ఉన్నారు.గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి, ఖమ్మం అసిస్టేంట్ కమిషనర్ గణేష్ అభినందించారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

**జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి జి.భానుమతి.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం లీగల్ / జనవరి 24 / అక్షరం న్యూస్ –

సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం విద్య,సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పట్ల అవగాహన కల్పించడానికి " జాతీయ బాలిక దినోత్సవం" ను జరుపుకోవడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. శుక్రవారం కూలి లైన్ గవర్నమెంట్ హై స్కూల్ లొ నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మానసిక బలంను సాధించడం వల్ల ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించే ఆత్మస్థైర్యము మనలో ఉంటుందన్నారు. దైనందిన జీవితంలో విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా శారీరకంగా మరియు మానసికంగ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. జీవితానికి తొలిమెట్టు మానసిక ఆరోగ్యమని ఇది బాగుంటేనే మనలో ఆత్మవిశ్వాసం వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సి డబ్ల్యూ సి మెంబర్ మరియు న్యాయవాది ఎండి సాధిక్ పాషా, హెడ్ మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## కార్మిక సమస్యలపై పీవీకే 5 గని మేనేజర్ ని కలసిన ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 24 / అక్షరం న్యూస్ –

కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పీవీకే 5గని మేనేజర్ శ్యాం ప్రసాద్ ను కలసి కార్మిక సమస్యలు చర్చిండం జరిగినది.మహిళా ఉద్యోగులకు రెస్ట్ షెల్టర్ లను త్వరగా పూర్తి చేసి వారికీ అందుబాటులోకి తేవాలని అదేవిదంగా మైనింగ్ స్టాఫ్ సమస్యలను మేనేజర్ దృష్టికి తీసుకురావడం జరిగినది. మహిళా ఉద్యోగుల రెస్ట్ షెల్టర్ లను త్వరలో ఏర్పాటు చేస్తామని, మైనింగ్ స్టాఫ్ సమస్యలను కూడా తప్పకుండ పరిస్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు.ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబెర్ సకినాల సమ్మయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి. నవీన్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లాల సంబమూర్తి, సేఫ్టీ కమిటీ మెంబెర్స్ కొమ్ము సాంబయ్య,బండి సాయి.రామస్వామి,శంకర్, విజయ్,పృధ్వి. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నూతన జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన డీసీసీ అధ్యక్షులు ఫోరెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొడెం వీరయ్య..



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 24 / అక్షరం న్యూస్ –

కొత్తగూడెం డీసీసీ మైనారిటీ జిల్లా విభాగం అధ్యక్షులు మెహెముద్ ఖాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన నూతన మైనారిటీ జిల్లా విభాగ కార్యాలయం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నూతన జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన డీసీసీ అధ్యక్షులు ఫోరెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొడెం వీరయ్య. ఈ సందర్భంగా ముఖ్య కాంగ్రెస్ నాయకులు హర్షం వెకత్యం చేసారు. కార్యాలయ ప్రారంభ సభలో పోడెం వీరయ్య తో పాటు డీసీసీ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి , టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు , ఈ ప్రారంభోత్సవంలో వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముస్లిం మైనారిటీ పట్టణ మరియు మండల నాయకులు, వివిధ నియోజకవర్గాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు, హాజరైనారు, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కొత్వలా శ్రీనివాస్ . డీసీసీబీ చైర్మన్ హన్మాంతారావు రావు , %ూజ% సెల్ జిల్లా అధ్యక్షులు చింత్రాల రవికుమాత, ఓబీసీ జిల్లా అధ్యక్షులు నర్సింహారావు, మహిళ సెల్ జిల్లా అధ్యక్షులు దేవి ప్రసన్న , వైస్ ప్రెసిడెంట్ కరీం పాషా, జిల్లా మైనారిటీ కార్యదర్శి గౌస్ పాషా, నియోజకవర్గం మైనారిటీ ఇంచార్జి గౌస్ పాషా, పాల్వంచ అధ్యక్షులు నూకల రంగా రావు, సీనియర్ కాంగ్రెస్ ఏఐటీయూసీ జలీల్ ,ఎల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ ధనియాలు . అహ్మద్, సర్దార్, బషీరిద్దీన్, సుభాని, మాసూద్, జానీ, గోరె బాబు, అక్బర్, ఖమర్ భాయ్, అయూబ్, భద్రాచలం అలీం, నయీమ్, అమీరుద్దీన్, ఖదీర్, జమాల్, ఫయాజ్యుద్దీన్, మరియు మహిళలు పాల్గొన్నారు.

## సృష్టి కర్త అయిన దైవానికి భయపడుతూ జీవించాలి.

**బంధుత్వ విచ్ఛిత్తి కి పాలు పడకండి.**

**జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు...షేక్ అబ్దుల్ బాసిత్ .**



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 24 / అక్షరం న్యూస్ –

శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా లక్ష్మీ దేవి పల్లి మండలంలోని "మస్జిద్ ఏ అక్సా" లో షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, నేటి సమాజంలో మానవ సంబంధాలు రోజు రోజుకు విచ్చిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

తల్లి పాదాల చెంత స్వర్గం ఉంది. జీవితాంతం తల్లిని భూజాల మీద మోసుకుని తిరిగి సేవ చేసిన ఆమె మనల్ని ప్రసవ వేదనలో అనుభవించిన చిన్న నొప్పి యొక్క ఋణాన్ని కూడా తీర్చుకోలేమని, మన ఆయువు ఆరోగ్య, ఐశ్వర్యాలు తల్లి తండ్రుల దీవేనలోనే ఉన్నాయని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని ఆయన బోధనలను ఆచరించడమే నిజమైన దైవ భక్తి అని అన్నారు.

సాటి మనిషి కష్టాలను దూరం చేయడం లో, సమాజం లోని ప్రతి ఒక్కరితో మంచితనం తో నడుచుకుంటే జీవితం లో ఆనందం కలుగుతుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ అన్వర్, గౌస్, ఇమామ్ షరీఫ్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 24 / అక్షరం న్యూస్ – శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న లిడిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్‌లి ను సందర్శించారు. ఇప్పటి వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో–ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సైలు రవి,జుబేదా బేగం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటిన స్టేట్ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పోదెం వీరయ్య.

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు .**



భద్రాద్రి కొత్తగూడెం /పాల్వంచ / జనవరి 24 /అక్షరం న్యూస్ –

పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కళాశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటి వాటిని సంరక్షించడం చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా కళాశాలకు అటానమస్ హెూదా కోసం తాను సహకరించానని గుర్తు చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ, మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, టివి రావు, సిహెచ్ రవి కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ జే మాధవి, డాక్టర్ టి అరుణకుమారి, డి రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, డాక్టర్ కొండలరావు, విజయ ప్రసాద్, డాక్టర్ శెట్టి స్వరూపారాణి, పారెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, పొట్లపువ్వు శ్రీనివాసరావు, డాక్టర్ ఎన్ శ్రీదేవి, లీల, సౌమ్య, శివ దీపిక, విమల, కావ్య, పర్వీన్, హారిక, రమేష్ ఈ శ్రీను, ధర్మారావు భాను ప్రవీణ్, పవన్, కరుణాకర్ మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడే చొప్పదండి మున్సిపల్ పాలకవర్గ వీడ్కోలు సమావేశం

చొప్పదండి/ కరీంనగర్,జనవరి 24 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మున్సిపల్ కౌన్సిల్ పాలక వర్గం తేదీ జనవరి 26 వ తేదీ 2025 సంవత్సరముతో గడువు ముగియుచున్నంధున తేదీ జనవరి 25 శనివారము రోజున ఉదయం 11 గంటలకు మున్సిపల్ కమిషనర్ కే . నాగరాజు ఆద్వర్యములో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్,కో–ఆప్షన్ సభ్యులకు చొప్పదండి శాశన సభ్యులు డాక్టర్ . మేడిపల్లి సత్యం సమక్షములో ఆత్మీయ వీడ్కోలు సభ సమావేశము ఎర్పాటు చేస్తున్నామని చొప్పదండి పురపాలక సంఘం కమీషనర్ తెలిపారు.



## ఘనంగా కిడ్స్ స్లేట్ ప్లే స్కూల్ వార్షికోత్సవం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 24/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ లోని కిడ్స్ స్లేట్ ప్లే స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పోరేటర్ ప్రతినిధి లంకల సంగారెడ్డి అన్నారు. శుక్రవారం మొదటి వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బుడిబుడి నడకలతో చిన్నారులు వేసిన స్టెప్పులు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నార్సింగిలో జోరుగా పశు సంక్రాంత్రి జాతర



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 24/ అక్షరం న్యూస్ : గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి వ్యవసాయ మార్కెట్లో పశు సంక్రాంతి జాతర సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నుంచి నార్సింగి వ్యవసాయ పశుల మార్కెట్లోకి పెద్ద ఎత్తున పశువుల క్రయ విక్రయాలు జరిగాయి. ఈ పశువుల సంతలో గుజరాత్ రాష్ట్రానికి చెందిన దులియా జాతి గేదె ఏకంగా రూ.4.50 లక్షలకు శేర్లింగంపల్లి మండలం నల్లగండ్ల గ్రామానికి చెందిన వెంకటరెడ్డి కొనుగోలు చేశాడు. ఈ మేరకు నార్సింగి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కోట వేణు గౌడ్ రసీదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్, డైరెక్టర్లు కుమార్, లక్ష్మీ శ్రీ , తలారి ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి లో విషాదం

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 24/ అక్షరం న్యూస్ :




మైలార్దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడలో నీ ఓ స్టీల్ ట్రేడర్స్ లో విద్యుద్ఘాతంతో కొండల్ ( 35 ) అనే కార్మికుడు మృతి చెందాడు. వరుణ్ స్టీల్ ట్రేడర్స్ లో స్టీల్ అన్ లోడ్ చేస్తున్న క్రమంలో విద్యుద్ఘాతం కావడంతో ఒక్కసారిగా ఘటన స్థలంలోనే మృతి చెందాడు. కార్మికుడు విద్యుద్ఘాతానికి లోనై చనిపోయినా యజమానికి స్పందించలేదు. చివరకు ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే మృతి చెందాడంటూ ఆసుపత్రి వర్గాలు తెలిపారు. దీంతో మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న బాధిత కుటుంబ సభ్యులు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్ ముందు బంధువులు ఆందోళన చేపట్టారు. 100 మంది మృతిడికి సంబంధించిన గ్రామస్థులు ప్రధాన రహదారిపై బైఠాయించారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామై పోలీసులకు,గ్రామస్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.గ్రామస్థులను నచ్చజెప్పి ప్రయత్నం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ లను అందించడం అభినందనీయం : రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 24/ అక్షరం న్యూస్ : మణికొండ జెడ్పీహెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్‌ను అందించేందుకు ఐడీబీఐ బ్యాంక్ ముందుకు రావడం అభినందనీయమని కౌన్సిలర్ రామకృష్ణా రెడ్డి అన్నారు. జెడ్పీహెచ్ ఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నిరంజన్, ఎంపీపీఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు దశరత్ నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఈ మేరకు సహకరించిన ఐడీబీఐ బ్యాంక్,వారు ఎంపీపీఎస్,జెడ్పీహెచ్ ఎస్ మణికొండ పాఠశాలకు ప్రింటర్,కంప్యూటర్ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. వీటి వల్ల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమానికి ఐడీబీఐ బ్యాంక్ ప్రాంతీయ కో-ఆర్డినేటర్ విశ్వనాథ్ ప్రభు,బ్యాంక్ మేనేజర్ వీరరాజు,అఖిలేష్,జై సింగ్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, శ్రీరాములు, బీరప్ప, రవికాంత్ రెడ్డి, ఆనంద్, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## లారీ కారు ఢీ... వ్యక్తికి తీవ్ర గాయాలు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 24 (అక్షరంన్యూస్)

వైరా మండలం స్టేజి పినపాక గ్రామం సమీపంలో లారీ కారు ఢీకొని కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్రగాయలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన చెరుకూరి క్రాంతి అనే యువకుడు స్వగ్రామం నుంచి కారులో వెళు_ుండగా కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీ ని అతివేగంగా ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో కారు ఐదు పల్టీలు కొట్టడంతో కార్ డ్రైవింగ్ చేస్తున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్థానికులు ప్రమాదానికి గురైన యువకుడ్ని అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు.

## ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న మండ ల విద్యాధికారి: ఏ వెంకటేశం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 24/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండలంలోని సోమిరేగడి తాండ ప్రజా పాలన గ్రామసభలో శుక్రవారం మండల విద్యాధికారి ఏ వెంకటేశం పాల్గొని దరఖాస్తులనుస్వీకరించారు రాష్ట్ర ప్రభుత్వం జనవరి26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ప్రారం భించే నాలుగు పథకాలైనటువంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లగురించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించా రు అదేవిధంగా జాబితాలో పేరు లేని వారి నుండి సుమారు70 నూతనదరఖాస్తులను స్వీకరించారుఈ కార్యక్రమంలో పంచాయ తీ సెక్రెటరీ నవీన్ వ్యవసాయ అధికారి ము కీద్ ఐకెపిజాతీయ ఉపాధిహామీపథకం అంగన్వాడి పోలీస్ సిబ్బంది తదితరులు సు మారు100మంది గ్రామస్తులు పాల్గొన్నారు

## జూదరుల అరెస్ట్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 24/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రం కళ్యాణి గ్రామ శివారులోని పోచమ్మ గుడి ప్ర క్కన గల ఖాళీ స్థలంలో పేకాటశిబిరంపై శు క్రవారం పోలీసులు దాడి చేసి పేకాట ఆడు తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుంచి 7030 రూ పాయలు రెండు బైక్ లు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎ స్సై బొజ్జ మహేష్ తెలిపారు

## అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 24/ అక్షరం న్యూస్ : పట్టణంలో రేషన్ కార్డులు సొంత ఇల్లు లేక ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని, ఏ ప్రభుత్వం వచ్చిన ఈ సమస్యలను పరిష్కారం చేయటంలో వైఫల్యం చెందుతున్నాయని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు విమర్శించారు. పట్టణంలో సొంత ఇంటి కోసం వేల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని ప్రజల కనీస అవసరాలు అయిన వాటిలో ఇల్లు అనేది ఎంతో ముఖ్యమైనదని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగి అప్లై చేసిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా అర్హత కలిగి అప్లై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలు వీటి కోసం ప్రభుత్వాలు మారిన ప్రతి సమయంలోనూ ప్రజలు దరఖాస్తులు చేస్తున్నారని అయినా సమస్య పరిష్కారం కావడం లేదని శరత్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. భద్రాచలం పంచాయతీ పరిధిలో 80 వేల జనాభా ఉంటే ఒకేరోజు గ్రామ సభ పెట్టడం సరైన పద్ధతి కాదని అధికారులు మరోసారి పునరాలోచించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగించాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే కేటాయించిన డబ్బులు బెడ్ రూములకు వసతులను కల్పించడంతోపాటు అసంపూర్తిగా మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూమ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందివ్వాలని బండారు శరత్ బాబు అధికారులను కోరారు.

## భద్రాచలం డిపో నందు ఘనంగా డ్రైవర్స్ డే



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 24/ అక్షరం న్యూస్: జాతీయ ప్రమాద రహిత మాసోత్సవల్లో భాగంగా ఈ రోజు భద్రాచలం డిపో నందు డ్రైవర్స్ డే నిర్వహించడం జరిగింది, గత ఇరవై నాలుగు సంవత్సరాలుగా ఎటువంటి ప్రమాద జరగకుండా ఉద్యోగం నిర్వహించిన ఎస్ కె మహబూబ్ ఈ 825166 డ్రైవర్ ని డిపో మేనేజర్ తిరుపతి ఘనంగా సన్మానించారు. అదే విధంగా విధులకు హాజరైన ప్రతి డ్రైవర్లకు పుష్పం ఇచ్చి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అలాగే నన్నపనేని మెమోరియల్ స్కూల్ భద్రాచలం నందు విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు డ్రైవర్ య్నొక్క ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన అయిదుగురు విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు టి రామ కృష్ణ మరియు స్కూల్ ఉపాధ్యాయులు, ఆర్టిసి అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ బి. శ్రీనివాస్ రావు, స్టేషన్ మేనేజర్ వీర వెంకన్న, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ పోకల సురేష్ పాల్గొన్నారు.

## 857 కంటి ఆపరేషన్లు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

**డి ఎం అండ్ హెచ్ ఓ డా. భాస్కర్ నాయక్,**

**చీఫ్ మేనేజర్ ఎస్బిఐ ఆఫ్ ఇండియా మధుసూధనాశాస్త్రి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 24 /అక్షరం న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో 5వ బ్యాచ్లో భాగంగా నేడు కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు. నేటి వరకు ఉచితంగా 700 మందికి కళ్ళజోళ్ళ పంపిణీ చేసి, ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్లో సుమారు 857 మందికి కంటి ఆపరేషన్లు 21 బ్యాచ్లుగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంకు డి ఎం అండ్ హెచ్ ఓ డా. భాస్కర్ నాయక్, చీఫ్ మేనేజర్ ఎస్బిఐ ఆఫ్ ఇండియా మధుసూధనాశాస్త్రి గార్లు ముఖ్య అతిథులుగా, గౌరవ అతిథిగా డా. బాలాజీ లు పాల్గొని కళ్ళజోళ్ళు పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడి, వారికి కావలసిన పూర్తి సహకారం అందజేస్తామని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డా.ఎస్.ఎల్.కాంతారావు డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం శ్రీబి.రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి సారథ్యంలో ఈ కార్యక్రమమును నిర్వహించామని వారికి ధన్యవాదాలు తెలుపుతూ, నేటి వరకు 857 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశామని, మిగిలిన 2 శిబిరాలు ఈ నెల 28, 31వ తేదీల్లో నిర్వహిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, ఆప్తల్మిక్ అధికారులు జి.సంజీవరావు, వి.శ్రీనివాసరెడ్డి, తిరుమలరావు, మారుతి కళాళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీవోస్ టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 24/ అక్షరం న్యూస్ : టిఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో భద్రాచలం టిఎన్జీవోస్ టేబుల్ క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమర్నేని రామారావు చైతన్య భార్గవ్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులు ఏ ప్రభుత్వ పాలనలో అయిన ప్రధాన భూమిక పోషిస్తారని, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకి అందుబాటులో ఉంటూ జవాబిదారితనంతో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోనికి తీసుకెళ్లడంలో అహర్నిశలు కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరబాబు జిల్లా నాలుగో తరగతి సంఘం అధ్యక్షులు సాదిక్ పాషా ట్రెజరర్ పడిగ నరసింహారావు గాంధీ కృష్ణ లింగమూర్తి మబ్బు ప్రసాద్ శ్రీనివాస్ కిరణ్ సోమయ్య ఉష అంజిబాబు హరి బ్రహ్మారావు బాలకృష్ణ వెంకటరమణ రామకృష్ణ వెంకటేష్ తదితర డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609